వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 16, మే, 2023 | 16 పేజీలు


## క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి



16లో.. జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

# బస్తాలు ఇచ్చేది మీరే.. తిరస్కరించేదీ మీరే

దెబ్బతిన్న బస్తాలతో ఇబ్బందులు పడుతున్న రైతులు
...
సమస్య పరిష్కరించాలని అన్నదాతల వేడుకోలు
...
ప్రభుత్వం స్పందించాలని డిమాండ్
...

**ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:**
మక్కల కొనుగోలుకు ప్రభుత్వం ముందుకు రావడంతో పాటు బస్తాలు కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తామనడంతో రైతులు ఒకింత సంతోష పడ్డారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇచ్చే బస్తాలు దెబ్బతిన్నవి ఇస్తుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. బస్తాలు ఇచ్చేది మీరే.. తిరస్కరించేదీ మీరేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు రైతులు. చిల్లులు పడిన బస్తాల వల్ల గోదాంలకు చేరే సమయంలో మక్కలను తిరస్కరిస్తున్నారని కావున నాణ్యమైన బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

2 లో..



## గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు



16లో.. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**
గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండరాదని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లు ఇలా త్రిపాఠి, వై.వి గణేష్‌లతో కలిసి నిర్వహించారు. ప్రజావాణిలో భూమి సమస్యలపై 7, పెన్షన్‌ల మంజూరుకు 2, ఇతర సమస్యలపై 6, మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు.




# బస్తాలు ఇచ్చేది మీరే.. తిరస్కరించేదీ మీరే



ప్రభుత్వమే మక్కల కొనుగోలుకు ముందుకు రావడంతో రైతులు సంతోష పడ్డారు. దీనికి తోడు బస్తాలు కూడా ప్రభుత్వమే సరఫరా చేస్తుండంతో రైతులకు బస్తాలతిప్పలు లేకుండా చెయ్యడంతో ప్రభుత్వంపైన, అధికారులపైన నమ్మకం పెంచుకున్నారు రైతులు. కాని రైతుల గొంతుగోశారు అధికారులు ప్రభుత్వమే కాంటాలు పెట్టె బస్తాల బాధ్యతను తీసుకుంది. ప్రభుత్వమే నాణ్యమైన బస్తాలను సరఫరా చెయ్యాల్సి ఉంది .ప్రభుత్వమే ఎవ్వరికైనా కాంట్రాక్ట్ ఇస్తే ఆకాంట్రాక్టర్ నాణ్యమైన బస్తాలు పంపేవిదంగా చర్యలు తీసుకోవాల్సి ఉంది. అది చేత కానప్పుడు చిల్లులు పడిన దెబ్బతిన్న బస్తాలతో కాంటాలు పెడితే బాద్యత ప్రభుత్వమే వహించాలి. కాని విచిత్రం ఏమిటంటే తానే చిల్లులు చినికి పోయిన బస్తాను సరఫరాచేసి తానే కాంటాలుపెట్టి చివరికి తన గోదాంలోనే దిగుమతి చేసుకునే సమయంలో కిరికిరిపెట్టి ఆ మక్కలు తీసుకోనని చెప్పి తిరస్కరిస్తున్నారు. దీనివల్ల సంబందంలేని రైతులు నిండా మునుగు తున్నారు. రైతులు అర్థికంగా నష్టపోతున్నారు. మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండంల కేంద్రంలో కేస బిక్షం అనేరైతు 320బస్తాల మక్కలు కాంటాలు పెట్టాడు. బస్తాలు ప్రభుత్వమే సరఫరా చేసింది అప్పుడే చినిగిన చిల్లులు పడిన బస్తాలను చూసి ఈబస్తాలలో కాంటాలు పెడితే ఏమి ఇబ్బంది ఉండదా అనే ప్రశ్న రైతుల నుండి వచ్చింది కాని ప్రభుత్వమే సరఫరాచేసింది కొనేది కూడా





ప్రభుత్వమే ఇబ్బంది ఏమి ఉండదు అని చెప్పడంతో నమ్మిన రైతులను నిలువునా గొంతుకోశారు అదికారులు . కాంటాలు పెట్టారు ఇక మనతో ఏమి పనిలేదని ఇంటిపోయిన రైతుకు వెంటనే కబురు నీవు పెట్టిన కాంటాల్లో చినిగిపోయిన చిల్లులు పడిన బస్తాలు ఉన్నవని ఆబస్తాలను తాము తిరష్కరిస్తున్నామని చెప్పడంతో మీరే గదా పంపించింది. అని రైతుఅడిగితే అది కుదరదు నాణ్యమైన చిల్లులులేని బస్తాలలో కాంటాలు మరల పెడితేనే తీసుకుంటామని లేదంటే వేరే చోట అమ్ముకోమని చెప్పడంతో రైతుద్రిగ్భ్రాంది చెంది ఏమి తోచక మరోమార్గంలేక మరల తిరగబోసి కాంటాలు పెట్టాడు. మొదటి సారి అంటే 50కేజీల బస్తాకురూ.25దీంతో 320 బస్తాలకురూ 8500మొదటిసారి మరల తిరగబోసి మరలకాంటాలు పెడితే హమాలీలు 8500తీసుకున్నారు. రైతునెత్తినఅదనంగారూ 8500పడింది మొత్తంగా రూ.17000 ఖర్చు ఐనవి అట్లనే బయ్యారానికి చెందిన బండారి శారద అనే, మహిళా రైతు 54బస్తాలు కాంటాలు పెడితే లోడ్‌చేసుకుని వెళ్లిన లారీ అదుపుతప్పి బోల్తాపడటంతో మరల తిరబోసి కాంటాలు పెడితే ఆబారం రైతు పైననే వేశారు. ఇదే లారీని లోడ్‌చేసుకుని తీరా గుడూరు ఎయంపిగోదాంకు తీసుకునిపోతే చినిగిన బస్తాలు చిల్లులుపడి ఉన్నవి ఈ బస్తాలనుతాము తీసుకోలేమపని చెప్పి తిరస్కరించారు. దీంతో మరల ఈ ప్రభుత్వమే సరఫరాచేసిన బస్తాలతో కాంటాలు పెట్టగా అప్పుడు తీసుకున్నారు. అప్పుడు సరఫరా చేసిన కాంట్రాక్టరే మరల సరఫరా చేశాడు అదనంగా మరల కాంటాల ఖర్చునుమాత్రం రైతు పైననే రుద్దారు. ఈమహిళా రైతుకు 50కేజీల బస్తాకు రూ 75 పడింది. సంబందంలేకపోయినా రైతులపైఇంత పెద్దఎత్తున బారంపడతుంది. నాసిరకం బస్తాలను సరఫరాచేసిన కాంట్రాక్టర్‌ను మాత్రం ఇదేమిటని ప్రశ్నించే సహాసం మంత్రిగాని యంపిగాని ఎమ్మెల్యేలుగాని కలెక్టర్‌గాని జెసి గానిఎవ్వరూ చెయ్యలేకపోతున్నారు. అంటే పరిస్థితిని అర్ధంచేసుకోవచ్చు.ఇదే సమయంలో రైతుల పక్షానగొంతు ఎత్తాల్సిన ప్రతిపక్షం మౌనంగానే కన్పిస్తున్నది.దీంతో రైతులగోడును పట్టించుకునే నాదులే లేడా అనేప్రశ్న రైతులనుండి వస్తుంది.ఎందుకంటే రైతులకు సంబందంలేదు ప్రభుత్వమే సరఫరాచేస్తుంది మరల ప్రభుత్వమే రైతులపై అదనపు బారం మోపుతున్న తీరే నిదర్శనం.

# మనస్థాపంతో ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



గణపురం, ప్రభాతవార్త

ఇంటర్ పరీక్షలో ఫెయిల్ అయ్యాడని మనస్థాపానికి గురైన విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బసవరాజుపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..బస్వరాజ్‌పల్లి గ్రామానికి చెందిన అంబటి రాకేష్(19) హన్మకొండ పట్టణంలోని ఓప్రయివేటు కళశ్శాలలో ఇంటర్ చదువుతున్నాడు. ఇటీవల విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయ్యానని మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. తల్లిదండ్రులు ఉదయం ఉపాధి పనులకు వెళ్లి వచ్చేసరికి ఉరి వేసుకొని చనిపోయాడు. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# కుంట్లం ఇసుక క్వారీలో వ్యక్తి మృతి

కాటారం, మే 15, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కుంట్లం-2 ఇసుక క్వారీలో పసుల ఎర్రయ్య అనే వ్యక్తి తలపై లారీ ఎక్కడంతో ఎర్రయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. లారీలలో ఇసుక లాగాడానికి వెళ్లిన ఎర్రయ్య విగతజీవిగా మారిపోయాడు. క్వారీలో ఎండ తీవ్రతకు లోనై చెట్టు క్రింద నిద్రిస్తుండగా ప్రమాదం చోటు చేసుకున్నట్లు తెలిపారు. మృతుడు ఎర్రయ్య స్వస్థలం పల్గుల గ్రామంగా తెలిపారు. ఎర్రయ్య మృతితో వారి కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. న్యాయం చేయాలని మృతదేహంలో మృతుని బంధువులు ధర్నా చేస్తున్నారు.

# సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ

ఖమ్మం,మే 15, ప్రభాతవార్త:

2023 సీఎం కప్ పోటీలలో భాగంగా మున్సిపల్ పరిధిలో నిర్వహిస్తున్న క్రీడా పోటీలను రాష్ట్ర రవాణాశ్శాఖ మాత్యు లు పువ్వాడ అజయ్ కుమార్ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖో.. ఖో, కబడ్డి, అథ్లె టిక్స్, వాలీబాల్, పుట్ బాల్ క్రీడలను మంత్రి పువ్వాడ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చి దిద్దామన్నారు. క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగి ఫిజికల్‌గా ఫిట్నెస్‌తో ఉంటారని తెలిపారు. జిల్లాలో వేసవి క్రీడా శిబిరాలలో 6 వేల పై చిలుకు పిల్లలు నమోదు చేసుకున్నారని, అందులో 50 శాతానికి పైగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నవారేనని, అందరూ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభను చా టాలన్నారు. తీవ్ర ఎండల దృష్ట్యా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉదయం 6. గంటల నుంచి 9.గంటల వరకు సాయంత్రం 5 నుండి 7 గంటల వరకు పోటీలు నిర్వహించాలని సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటుతో వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు కార్యక్రమంలో జిల్లా కలెక్టరన వీ.పి గౌతమ్ మాట్లాడుతూ సిఎం కప్ 2023 ని మున్సిపల్ , మండల స్థాయిలో సోమవారం నుండి ప్రారంభించినట్లు 5 విభాగాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల మున్సిపల్ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి జిల్లా స్థాయికి ఎంపిక చేస్తారని , జిల్లా స్థాయిలో 11 విభాగాలలో పోటీలు ఉంటాయని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి రాష్ట్ర స్థాయి ఎంపిక చేస్తారని, రాష్ట్ర స్థాయిలో విభాగాలలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. 15 నుంచి 36 సంవత్సరాలు మధ్య ఉన్నవారు ఈ పోటీల్లో పాల్గొనవచ్చన్నారు. గ్రామాలలో ప్రతిభ ఉన్న క్రీడా కారులను ఈ పోటీలకు సధ్వినియోగం చేసుకొని తమ ప్రతిభను చాటుకోవాలన్నారు. జాతీయంగా, అంతర్జాతీయంగా ఎదగడానికి ఈ పోటీలు మంత్రి వేధిక అవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్.వారియర్, నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఆదర్స్ సురభి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖర్ శర్మ, జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి పరందామరెడ్డి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# సీఎం కప్ 2023 క్రీడలను ప్రారంభించిన మంత్రి పువ్వాడ




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం నందు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సీఎం కప్ 2023 పేరున నిర్వహించనున్న పలు క్రీడలను సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఖో ఖో, కబడ్డీ, పరుగు పందెం, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడలను జెండా ఊపి ప్రారంభించారు. ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంను అన్ని హంగులతో, క్రీడాకారులకు సకల వసతులు, సౌకర్యాలతో తీర్చిదిద్దామని పేర్కొన్నారు. అన్ని క్రీడలకు కావాల్సిన సౌకర్యాలను కల్పించామని, క్రీడాకారులు వారి క్రీడల్లో పట్టుదలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వీ.పీ.గౌతమ్, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర్ వర్మ, జిల్లా క్రీడా అధికారి పరంధామ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహసంబందాలు మెరుగు

**జడ్పీఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి**

**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఆరోగ్యంతో పాటు స్నేహ సంబందాలు మెరుగు పడుతాయని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కారుణ్య జ్యోతి ఇంగ్లీషుమీడియం హైస్కూల్ ప్రారంభంలో చీఫ్‌మినిస్టర్ కప్ 2023 క్రీడలను ఆమె సోమవారం స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి నుండి 17వ తేది వరకు వరుసగా మూడు రోజులు రాష్ట్ర వ్యాప్తంగా జరు గుతున్న సీఎం క్రీడోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని కోకో, కబడ్డీ, వాలిబాల్, క్రీడలతో పాటు అథ్లెటిక్స్, ఇన్‌డోర్ గేమ్స్ నిర్వహించబడుతాయన్నారు. ఈ క్రీడలతో స్నేహ సంబందాలు మెరుగు పడటమే కాకుండా గెలుపు ఓటములు సహజమని క్రీడల్లో పాల్గొనే వ్యక్తులు గెలుపే లక్ష్యంగా వెళ్లాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల



సునిత ప్రవీణ్‌గౌడ్, ఎంపిటిసి జన్ను జయరావు, ఎంపిడివో విజయ్‌కుమార్, వివిధ గ్రామాల నాయకులు, ప్రజాప్రతినిదులు, క్రీడాకారులు పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి ఎస్ఐగా నగేష్

**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**




నల్లబెల్లి పోలీస్టేషన్ ఎస్ఐగా ఎన్.నగేష్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల ఇంచార్జి ఎస్ఐగా ఉన్న సురేష్‌నాయక్ నర్సంపేట పట్టణానికి బదిలీకాగా ఆయన స్థానంలో నగేష్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని అదేవిధంగా ఎలాంటి అలజడులు ఇబ్బందులు ఎదురైనా నేరుగా పోలీసులకు సమాచారం అందించి తగు రక్షణను పొందాలని ఆయన కోరారు. ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన సురేష్‌నాయక్‌ను పలువురు ప్రముఖులు, పాత్రికేయులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జానీపాషా

**నెక్కొండ, మే 15, ప్రభాతవార్త**



నెక్కొండ మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన షేక్ జానీ పాషా ఇక్కడ పనిచేసిన ఎస్ఐ సీమా పర్వీన్ గ్రూప్స్ ప్రిపరేషన్ కొరకు లాంగ్ లివ్ పెట్టడం జరిగింది. కావున నర్మెట నుంచి నెక్కొండ ఎస్‌గా షేజ్ జానీ పాషాను సీసీ రంగనాథ్ ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని శాంతి భద్రతలకు విఘాతం కల్గించిన ఎవరిని వదిలి పెట్టేది లేదన్నారు. గ్రామాల్లో ఎలాంటి అల్లర్లకు పాల్ప డకుండా ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీసులను సంప్రది ంచాలన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదన్నారు.

## పాడే మోసిన మాజీ ఎంపీ సీతారాం నాయక్

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ గ్రామానికి చెందిన ఐటిడిఏ ఉద్యోగి భూక్య లాల్ తల్లి భూక్య రుక్మమ్మ అనారోగ్యంతో మరణించింది. విషయం తెలుసుకున్న మాజీ ఎంపీ అజ్మీర సీతరాం నాయక్ గ్రామానికి చేరుకొని ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొని పాడే మోశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. కాగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ రుక్మమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి తన సంతాపాన్ని తెలిపారు.

## ఈజీఎస్ పనులను పరిశీలించిన గోవింద్ నాయక్

**ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేసేందుకు కుట్ర**

**డబ్బుల చెల్లింపు లలో జాప్యం చేయడం తగదు**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్**

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**



ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. గోవిందరావు పేట మండలంలోని బాలాజీ నగర్ గ్రామంలో సోమవారం ఉదయం బిఆర్ఎస్ గోవిందరావు పేట మండల అధ్యక్షులు సూరపనేని సాయి కుమార్, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహ నాయక్, సర్పంచ్ దారావత్ రాకేష్ లతో కలిసి గ్రామ సమీపంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. పనులు చేస్తున్న కూలీల వద్దకెళ్లి వారితో మాట్లాడి పని వివరాలు, డబ్బుల చెల్లింపులు, హాజరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ ఎత్తివేసే విధంగా ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే పనిచేసే క్రమంలో హాజరు విధానం, మౌళిక సదుపాయాల తొలగింపు, డబ్బుల చెల్లింపులో జాప్యం చేయడం జరుగుతుందని అన్నారు. కూలీలకు గత సంవత్సరం డబ్బులు ఇప్పటి వరకు చెల్లించడం లేదని తెలిపారు. ఈజీఎస్ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, రాబోయే రోజుల్లో ధర్నా, రాస్తారోకో చేసి కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గోవింద్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల నాయకులు కొర్ర జగన్, అజ్మీర బిక్కు నాయక్, మండల మహిళా నాయకురాలు నూనావత్ సమ్మక్క, రాజు, బానోతు బాలు, తేజావత్ హరి సింగ్, ములుగు మాజీ ఆత్మ చైర్మన్ బైకానీ ఓదెలు, నాయకులు బల్గూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన సీతక్క

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:**

మండలంలోని ఏటూరు గ్రామానికి చెందిన ఎంపీటీసీ చిట్యాల శైలజ అరుణ్‌కుమార్ గృహ ప్రవేశానికి ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యే సీతక్క హాజరయ్యారు. అదేవిధంగా బట్టాయి గూడెం గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెసన నాయకుడు గుంటి రఘు బాబు వివాహానికి హాజరై నూతన దంపతులను కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఎండి.అప్సర్ పాషా, మండల ఇంచార్జి జాడి రాంబాబు, ఎంపీపీ జనగం సమ్మక్క, వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, ఏటూరునాగారం కాంగ్రెస్ మండల అధ్యక్షులు చిటమట రఘు, ఏటూరునాగారం ఎంపీటీసీ గుడ్ల దేవేందర్, సింగారం ఉపసర్పంచ్ గడ్డం నాగేష్, సోషల్ మీడియా జిల్లా కో ఆర్డినేటర్ సునార్కని సాంబశివ, యూత్ నాయకులు దుర్గం ప్రభాకర్ పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉపాధిహామి పనుల్లో ట్రాక్టర్ బోల్తా డ్రైవర్ మృతి

**నర్సంపేట, మే 15, ప్రభాతవార్త**



మండలంలోని గురిజాల గ్రామంలో ఉపాధిహామి పనులు చేస్తుండగా ట్రాక్టర్ బోల్తాపడి డ్రైవర్ మృతిచెందిన సంఘటన సోమవారం చేసుకుంది. ఎంపిడివో శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం ఉపాధిహామి పనుల్లో భాగంగా గ్రామంలోని పెద్ద చెరువులో పూడిక తీత పనులు జరుగుతున్నాయి. పెండ్యాల మహేందర్ ట్రాక్టర్‌తో మట్టి తరళిస్తుండగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తాపడటంతో తీవ్ర గాయాలపాలైన మమేందర్‌ను అంబులెన్స్‌లో నర్సంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రిలోకి తరళించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు తెలిపారు.

## కంటివెలుగు నిరుపేదలకు వరం



**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు నిరుపేదలకు వరం లాంటిదని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండలంలోని అడవిరంగాపురం గ్రామంలో కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటివెలుగు శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అందత్వాన్ని నివారిచేందుకు కంటివెలుగు శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు. కళ్లల్లో నలకలు పడకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. అనంతరం కళ్లజోళ్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కొండెం రమాదేవి విజేందర్‌రెడ్డి, ఎంపిటిసి పిండికుమారస్వామి, డాక్టర్ దుర్గ, ఆప్తాలిక్ ప్రసన్నజ్యోతి, ఆపరేటర్ ప్రవీణ్‌కుమార్, ఏఎన్ఎం రోజా, అంగన్‌వాడీ టీచర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధారాలతో వస్తే తప్పక న్యాయం చేస్తా

**ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం**



**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగకపోతే, ఆధారాలతో తన దగ్గరికి వస్తే తప్పక న్యాయం చేస్తానని ములుగు జిల్లా ఎస్పీ గౌస్ ఆలం తెలిపారు. నూతన ఎస్పీగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి సామాన్య ప్రజలకు మరింత చేరువయ్యేందుకు తన కార్యాలయంలో ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ప్రజల నుండి ఫిర్యాదులు నేరుగా స్వీకరించేందుకు కంప్లైంట్ బాక్స్ ఏరా ్పటు చేయడం, చరవాణి ద్వారా ఫిర్యాదుల స్వీకరణ వంటి కార్య క్రమం చేపడుతున్నారు. వాస్తవాల పరిశీలనలో న్యాయం ఉంటే తక్షణ న్యాయం వంటి చర్యలు తీసుకుంటున్నారు. అందులో భాగంగానే స్థానిక పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగని ఎడల తను నేరుగా సంప్రదించాలని ఆయన కోరారు.

# రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి : బీజేపీ

**భూపాలపల్లి, మే15, ప్రభాతవార్త**



దేశానికి అన్నం పెట్టె రైతన్నలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సామల మదుసూదన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం పట్టణ ప్రధాన కార్యదర్శి తుమ్మేటి రాంరెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో రైతుల నానా ఇబ్బందులు పడుతుండగా రైతులకు ఇచ్చిన హామీలను సీఎం కేసిఆర్ అమలు చేయటం లేదని ఆరోపించారు. ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని ప్రకటించిన సీఎం కేసిఆర్ ఉచితంగా ఎరువులు ఇస్తామని వెల్లడించి అమలు చేయటం లేదన్నారు. మరో వైపు వర్షాలు పడుతూ రైతుల పండించిన పంటలు పూర్తిగా ద్వంసం కాగా ఆర్ధికంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపి సెంటర్‌లలో తేమతో, రైస్ మిల్లర్‌లు క్వింటాల్‌కు ఐదు నుండి ఆరు కిలోల చొప్పున కోత విధిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం ఎటువంటి తరుగు లేకుండా తడచిన ధాన్యంను పూర్తి స్థాయిలో కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన మొత్తంను విడుదల చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు కోరే సుధాకర్, జోగుల కుమార్, మనోహర్‌రెడ్డి, గోదారి గణేష్ తదితరులు పాల్గోన్నారు.



## క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి..

**-జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ**

**చిట్యాల, మే 15, ప్రభాతవార్త**

క్రీడాకారులు క్రీడా స్పూర్తిని, నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని జడ్పీ సీఈఓ విజయలక్ష్మీ, ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్‌లు అన్నారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సిఎం కప్ క్రీడోత్సవాలను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్రపి గ్రామంలో క్రీడా మైదానాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. క్రీడల వల్ల శరీర ధారుఢ్యంతో పాటు మానసికోల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడాస్పూర్తిని పెంపొందించుకొని జాతీయ స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామయ్య, ఎంపిఓ రామకృష్ణ, ఎస్ఐ శాఖాన్, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీలు కట్కూరి పద్మ- నరేందర్, దెబ్బేట అనిల్, పిఈటీలు పాల్గొన్నారు.

## బీరన్న ఉత్సవాలకు హాజరైన జీఎస్సార్

**భూపాలపల్లిరూరల్, మే15, ప్రభాతవార్త**



మండలంలోని నాగారం గ్రామంలో గొల్లకురుమల ఆరాధ్య దైవమైన భీరన్న ఉత్సవాలు అత్యంత వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాలను టీపీసీసీ మెంబర్ గండ్ర సత్యనారాయణరావు సోమవారం ముఖ్య అతిధిగా హాజరై బోనాలు ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గొల్లకురుమల కులస్తులకు బీరన్న బోనం ఎంతో విశిష్టమైనదని అన్నారు. తాము కోరిన కోర్కెలు నెరవేర్చాలని పిల్లపాపలు సల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం జీఎస్సార్‌ను కమిటి నిర్వాహకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బావు గట్టయ్య, అంబాల రవి, తడకల రాజు, అంబాల శ్రీనివాస్, బాషబోయిన గంగులు, బుర్రి మదునయ్య, అంబాల దేవేందర్, బావు దేవేందర్, కడిడిన పర్వతాలు, ఉమ్మల్ల సమ్మయ్య, బోజా నాయక్ పాల్గోన్నారు.

## బాధిత కుటుంబాలకు సునీల్ రెడ్డి పరామర్శ

**కాటారం, మే 15, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరుకుంట గ్రామంలో పాముకాటుకు గురైన మాజీ ఉపసర్పంచ్ మొగిలి లచ్చయ్యను. లక్ష్మీపురంచ గూడురు గ్రామాలలో ప్రమాదంలో గాయపడిన షేక్ సత్తాబీ, కాల్వల వెంకటయ్యలను బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి సోమవారం పరామర్శించారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈపరామర్శలో వారితో పాటు బిజెపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు పూసాల రాజేంద్రప్రసాద్, తోడే శ్రీనివాస్ రెడ్డి, ఓబిసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గోనె రాజిరెడ్డి, బాసాని రామస్వామి, కట్టెకోళ్ల సర్వతాలు, షేక్ రహాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# మేదరి సంఘం రాష్ట్ర ఎన్నికలను జయప్రదం చేయండి

**-మంచి నాయకత్వంతోనే కుల అభివృద్ధి జరుగుతుంది**
**-సమర్థులైన అభ్యర్థులనే పదవులకు ఎన్నుకోవాలి..**
**-మేదరి సంఘం జిల్లా అధ్యక్షులు గైని రమేష్**

**భూపాలపల్లి, మే 15, ప్రభాతవార్త**



హైదరాబాద్‌లో రేపు జరుగనున్న మేదరి(మహేంద్ర) సంఘం రాష్ట్ర ఎన్నికలను జయప్రదం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేదరి(మహేంద్ర) సంఘం అధ్యక్షులు గైని రమేష్ పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు గైని రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది పృథ్వీలు మాట్లాడారు. సమర్థవంతమైన నాయకులను ఎన్నుకుంటేనే కుల సంఘాలు అభివృద్ధి చెందుతాయని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులకు సూచించారు. మీయొక్క ఓటు ఎంతో అమూల్యమైందని కావున దానిని మంచి కోసం మాత్రమే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నియామవళిని అనుసరిస్తూ సమయానుకూలంగా జిల్లా నుండి 10మందితో కూడిన రాష్ట్ర కౌన్సిల్ సభ్యులతో హజరయి ఎన్నికలను విజయవంతం చేయాలని తెలిపారు. ప్రస్తుతం ఎంతో మంది మేదరి కులస్థులు జిల్లాలో కులవృత్తిపై ఆధారపడుతున్నారని వారికి సరైన ముడి సరుకు వెదురు ప్రభుత్వం నుండి సక్రమంగా అందడం లేదని అన్నారు. ప్రభుత్వం ద్వారా ప్రతి నిరుపేద మేదరి కుటుంబాలకు సబ్సిడీ ద్వారా వెదురు బొంగులు, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు వచ్చేలా కృషి చేసే విధంగా చూడాలన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మేదరి కులస్థులు అత్యంత వెనుకబడి పోయారని వారికి ఆర్థిక చేయూతనిచ్చేందుకు గాను వెదురు బొంగులు సబ్సిడీ ద్వారా అందేలా రాష్ట్ర నాయకులు కృషి చేయాలని అన్నారు. ప్రసుత్తం జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వెదురును అధిక ధరలకు కొనుగోలు చేసుకుంటూ వృత్తిని కనుమరుగు కాకుంటా చూసుకుంటున్నారని అన్నారు. అటవీ అధికారుల వేధింపులు మేదరి కులస్థులకు లేకుండా చూడాలని, వృత్తినే నమ్ముకొని ఉన్న వారిని గుర్తించి నూతనంగా ఏర్పాటు కానున్న రాష్ట్ర రథసారథులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు జిల్లా వర్కింగ్ ప్రసిడెంట్ పిల్లి రాయలింగు, జిల్లా కోశాధికారి పర్ల రమేష్, జిల్లా లీగల్ అడ్వైజర్ రేపాల సంతోష్ కుమార్, జిల్లా సీనీయర్ నాయకులు పాడి రమేష్, ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాల వేణు గోపాల్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బూర పద్మ, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలువేరు శ్రీధర్, భూపాలపల్లి మండల అధ్యక్షుడు గైని చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి మన్న సంపత్, కోశాధికారి పట్నూరి శేఖర్‌బాబు, బూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.






## గనుల వద్ద ఐఎన్‌టియుసి సంబురాలు

**భూపాలపల్లి, మే15, ప్రభాతవార్త**

కర్ణాటక రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో కాంగ్రేస్ పార్టీ ఘన విజయం సాధించటం పట్ల భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి గనుల వద్ద ఐఎన్‌టియుసి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02లో కాంగ్రేస్ పార్టీ విజయం సాధించటంలో రాష్ట్ర ఎన్నికల ఇంచార్జీ దుద్దిళ్ల శ్రీధర్‌బాబు విశేష కృషి చేసారని పలువురు ఐఎన్‌టియుసి నాయకులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ ఉపాధ్యక్షుడు పసునూటి రాజేందర్, పట్టణ కాంగ్రేస్ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, నాయకులు కంచర్ల సదానందం, బేతేల్లి మధుకర్‌రెడ్డి, ఎస్ హుస్సేన్, జనార్ధన్, పోతుగంటి భద్రయ్య, నారాయణ, రాంచందర్, సారయ్య పాల్గోన్నారు.

గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి..

## -సిఎం కప్ క్రీడా పోటీల ప్రారంభంలో రావుల కల్పన-మొగిలి

**-మల్హర్‌లో ఘనంగా సిఎం కప్ పోటీలు**

**మల్హర్‌రావు, మే 15, ప్రభాతవార్త**



గ్రామీణ క్రీడాకారులు ఉత్తమ ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయి లో రాణించాలని తాడిచర్ల ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి అన్నారు. మండల కేంద్రమైన తాడిచర్లలోని ప్రభుత్వ జూని యర్ కళశాల మైదానంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు సోమవారం సిఎం కప్ 2023క్రీడా వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, పరుగు పందెం తదితర పోటీలను తాడిచర్ల ఎంపిటీసీ-1 రావుల కల్పన-మొగిలి అధ్యక్షతన ఎంపిడిఓ నరసింహమూర్తి, తహశీల్దార్ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో సిఎం కప్ 2023పోటీలు ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంపిటీసీ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ మెంబర్ ఆయూబ్ ఖాన్, పిఈటీలు యోగానంద స్వామి, రాంప్రసాద్, పిఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో అవసరం

**-రేగొండ ఎంపిపి పున్నం లక్ష్మీ**

**రేగొండ, మే 15, ప్రభాతవార్త**



వేసవికాలంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సిఎం కప్ క్రీడలను రేగొండ ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తూ మనలోని క్రీడల నైపుణ్యతను వెలికి తీసేందుకు సిఎం కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సిఎం కప్ క్రీడలను రేగొండ మండలంలోని మహత్మా జ్యోతిరావు పూలే పాఠశాల కేంద్రంలో నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శామ్యూల్, యంపిడిఓ జి.సురేందర్, తాసీల్దార్ షర్ఫోద్దిన్, ఎంపిటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రవీందర్ రావు, ఎంపిటీసీ మైస సుమలత-భిక్షపతి, సర్పంచ్ ఎడునూతుల నిషీధర్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు విజయ కుమార్, భాస్కర్, ఇందిరా దేవి, చందు, పాఠశాలల పీడిలు, పిఈటీలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేయూ భూముల కబ్జాదారులపై పీడీయాక్టు నమోదు చేయాలి

**-కేయూ విద్యార్థిసంఘాల జేఏసీ డిమాండ్**



**ఎడ్యుకేషన్ కేయూ, మే15 ప్రభాతవార్త :**
కేయూ విద్యార్థి సంఘాల జాక్ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు కబ్జాకు గురవుతున్న యూనివర్శిటీ భూములను సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా కేయూ జాక్ చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోనే అతిపెదన యూనివర్శిటీ అయిన కేయూ 600ఎకరాల విస్తీర్ణంతో ఏర్పడ్డ యూనివర్శిటీ నేడు 450ఎకరాలకే ఉండడం గమనార్హం అన్నారు. యూనివర్శిటీ భూములు రోజురోజుకు కబ్జాదారుల చేతిలో కబ్జాకు గురై జిల్లామంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా యూనివర్శిటీ అధికారులు భూములను కాపాడడంలో ఎందుకు విఫలమవుతున్నారో అర్థం కావడంలేదని ఎద్దేవా చేశారు. సర్వేనంబర్లు 32/2, 38లస్కర్ సింగారం శివారులో కొనసాగుతున్న కబ్జాలు పక్కనే ఉన్నా పలువేల్పుల శివారులోని సర్వే నంబర్లు 412, 413, 414లోని భూములు కబ్జాలైన రీఇగా నేడు యదేచ్ఛగా కబ్జాచేసే ప్రయత్నాలకు పూనుకోవడం దుర్మార్గం అన్నారు. అధికారుల అండదండలతో యధేచ్ఛగా రెచ్చిపోతున్న భూకబ్జాదారులు కబ్జాదారులని తేలినప్పటికీ చర్యలు చేపట్టలేని దుస్థితి నెలకొందన్నారు. ఇరవై ఏళ్ల కబ్జాల చరిత్రలో అధికారులు ఎలగబెట్టిందేమీ లేదని, ఎక్కడి కబ్జాలక్కడే నని విమర్శించారు. పీడీ యాక్టులాంటి చర్యలు నిర్వహిస్తే తప్ప కబ్జాలకు అడ్డుకట్టలు పడవన్నారు. కబ్జాల వెనుకాలున్న అధికార పార్టీ నాయకులు ఎవరూ అని, కలెక్టర్ల నివేదికలు లాండ్స్ కమిటీ నివేదికలు నీళ్లపాలు చేస్తున్న విశ్వవిద్యాలయ అధికారులు ఉన్నారని ఆరోపించారు. కార్యక్రమంలో బీఎస్ఎఫ్కేయూ అధ్యక్షులు కళ్లెపల్లి ప్రశాంత్, బీసీ విద్యార్థిసంఘం ఇన్చార్జి ఆరెగంటి నాగరాజ్, జాక్నేతలు కాశీనాథ్, సుఖేందర్, మహేష్, మధు, రాజేష్, రవి తదితరులు పాల్గొన్నారు.




## యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి

**ఎడ్యుకేషన్ కేయూ, మే15 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో అన్ని విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం కేయూ మొదటి గేట్ వద్ద ఎండను సైతం లెక్కచేయకుండా సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట ప్రకారం జేఎల్డీఎల్, పాలిటెక్నిక్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేసిన విధంగానే యూనివర్శిటీలలో పనిచేసే కాంట్రాక్టు అధ్యాపకులను కూడా రెగ్యులరైజ్ చేయాలని ఎన్నో ఏళ్లుగా తక్కువ వేతనంతో పనిచేస్తు తెలంగాణ వస్తే మా జీవితాలు బాగుపడుతాయని ఆశించామన్నారు.

కానీ రెగ్యులరైజ్ ఇంకా కాలేదని రాష్ట్ర వ్యాప్తంగా యూనివర్శిటీలలో గత వారం రజులుగా వివిధ రూపాలలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్చేశారు.

కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు డా. మాదాసి కనకయ్య, డా.మామిడి లింగయ్య, డా.రమేష్, డా.లక్ష్మారెడ్డి, డా.కె.మధుకర్రావు, ఆరూరి సూర్యం, డా.సాదురాజేష్, డా.నాగేశ్వరరావు, డా.సదాశివ, డా.రాధిక, డా.మంతిని శంకర్, డా.బివి.గోపినాథ్, డా.నరసింహులు, డా.వెంకటేశ్వర్లు, గడ్డం కృష్ణ, చిర్రరాజు, రాజేశ్వరి, డా.సతీష్, డా.రవీందర్, డా.లక్ష్మారెడ్డి, రవికుమార్, కవిత, వినుత, వందన, శ్రీలత, డాక్టర్ నరసింహరావు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే మానసిక ఉల్లాసం

**-ఎంపిపి జినుగు అనిమి రెడ్డి**




**రాయపర్తి, మే 15, ప్రభాతవార్త**
క్రీడలతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపిపి జినుగు అనిమి రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణం,సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల,కళాశాల క్రీడా మైదానంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ కప్ 2023 ఆటల పోటీలు జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, ఎంపీడీఓ జి.కిషన్, తహసీల్దార్ కుసుమ సత్యనారాయణ, ఎస్ఐ బండారి రాజు, మండల నోడల్ అధికారి గారే కృష్ణమూర్తిలతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పిఏసిఎస్ చైర్మన్ కుందూరు రామ్ చంద్రా రెడ్డి, ఎంపీఓ తుల రామ్మోహన్, ఏపిఓ కుమార్, ఏపిఎం అకోక్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి సర్పంచ్ గారే నర్సయ్య, సర్పంచ్ల ఫోరమ్ మండల అధ్యక్షుడు రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరమ్ మండల అధ్యక్షుడు ఐత రామ్ చందర్, వివిధ గ్రామాల సర్పంచ్లు లేతకుల సుమతియాదవ రెడ్డి, కోదటి దయాకర్ రావు, చెడుపాక కుమార్, చిన్నల వనజలక్ష్మినారాయణ, పీఈటీలు, సీసీలు, మండల పార్టీ నాయకులు చందు రామ్, అధికారులు, క్రీడాకారులు, మహిళా క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి చెందిన సుధకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, మే15 ప్రభాతవార్త :**



కేయూ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ విభాగానికి చెందిన సుధకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ కె. సుధ హెచ్ఆర్ పాలసీస్ అండ్ ప్రాక్టీసెస్ ఇన్ ఎపిఎస్ఆర్టీసీ ఎ జోనల్ కంపారిజన్ అనే అంశంపై విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య బి.వెంకటరత్నం పర్యవేక్షణలో పూర్తిచేశారు. కరీంనగర్కు చెందిన డాక్టరేట్ కె.సుధను పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

## యూనివర్శిటీ కేంద్ర గ్రంథాలయంలో మొక్కలునాటిన ఆచార్య షమిత

**ఎడ్యుకేషన్ కేయూ, మే15 ప్రభాతవార్త :**



విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయంలో మెంబర్ ఇన్చార్జి ఆచార్య సమితతోపాటు సిబ్బంది గ్రంథాలయ ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ మెంబర్ ఇన్చార్జి ఆచార్య జి.షమిత, ఆచార్య మహమ్మద్ ముస్తఫా, డాక్టర్ సుజాత, ఐజాక్, ప్రభాకర్, తేజావత్ జావేర్, వి.కృష్ణమాచారి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని వెలికితీసేందుకే సిఎం క్రీడలు

**-జడ్పీ చైర్పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్**

**-సిఎం కప్ క్రీడల ప్రారంభంలో పాల్గొన్న జడ్పీ చైర్ఫర్సన్**

**కాటారం, మే 15, ప్రభాతవార్త**



గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకే తెలంగాణ ప్రభుత్వం సిఎం కప్ ద్వారా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ అన్నారు. సోమవారం కాటారం మండలకేంద్రంలోని గిరిజ గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో ఎంపిపి పంతకాని సమ్మయ్య అధ్యక్షతన సిఎం కప్ క్రీడల ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి జడ్పీ చైర్ఫర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో వారితో పాటు యంపిటీసీలు తోట జనార్ధన్, జాడీ మహేశ్వరి-రమేష్, మహేష్ రవీందర్ రావు, దామెరకుంట సర్పంచ్ బాసాని రఘువీర్, మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, తాసిల్దార్ లక్కాకుల జివాకర్ రెడ్డి, గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్, కరుణాకర్ రావు, పిడిలు యస్.రమేష్, యం.శ్రీనివాస్, ఆర్.చందు, యం.అజయ్, యం.వెంకటేష్, పి.రాజు. డి.శ్రీధర్, పీఈటి రాజేశ్వరి, ఏ.రాధ, వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడాకారులు, సర్పంచ్లు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

# కాకతీయ నగర్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలి



**నర్సంపేట, మే 15, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని కాకతీయ నగర్ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని ఏబివిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రెవిన్యూ కలెక్టర్ శ్రీవత్స లాకి వినతిపత్రం అంద చేశారు. ఎబివిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో 9వ వార్డ్ కాకతీయ నగర్‌లో గత 15 సంవత్సరాల క్రితం మూతపడ్డ ప్రభుత్వ పాఠశాల స్థలాలు కాపాడాలని వరంగల్ జిల్లా కలెక్టర్‌కి గత నెల 24 తేదీన ఎబివిఎస్ఎఫ్ మరియు ఏఐఎఫ్‌డిఎస్ సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని రక్షించడంలో అధికారులు ఎలాంటి శ్రద్ధ చేయించకపోవడం చాలా బాధాకరమైన అన్నారు. కాకతీయ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని మండల ఎంఈఓ మరియు నర్సంపేట తాసీల్దార్ మరియు నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గార్ల దృష్టి తీసుకువెళ్లిన కానీ ఫలితం శూన్యం అందుకే సోమవారం ప్రజావాణీలో కాకతీయ నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని రెవిన్యూ కలెక్టర్ శ్రీవత్స లా సార్ తీసుకువెళ్లిన వెంటనే కలెక్టర్ స్పందించి డిఈఓని పిలిచి పాఠశాలకు సంబంధించిన స్థలాన్ని గుర్తించి హద్దులు ఏర్పాటు చేయవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, శ్రీకాంత్, వినయ్, జగన్, ప్రసాద్, సందీప్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

**దుగ్గొండి, మే 15, ప్రభాతవార్త**

క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుందని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, నర్సంపేట ఏసిపి సంపత్‌రావు అన్నారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో సీఎం కప్ మండల స్థాయి ఆటల పోటీలను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. ఆటలతో స్నేహ భావం భవిష్యత్తులో మంచి మార్గాలను చూపిస్తుందన్నారు. క్రీడలతో క్రమశిక్షణ వస్తుందన్నారు. అనంతరం కబడ్డీ వాలాబాల్, ఖోఖో ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత కుమార్, సర్పంచ్‌లు కూస సమత రాజు, మొగ్గం మహేందర్, ఇట్టబోయిన స్వామి, మోడెం విద్యాసాగర్, బొమ్మగాని ఊర్మిళ వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు, పిండికుమారస్వామి, బండి జగన్నాథం మోర్తాల రాజు, సొసైటి చైర్మన్లు, ఊరటి మైపాల్‌రెడ్డి, సుకినె రాజేశ్వర్‌రావు, కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు రాంరెడ్డి, మల్లికార్జున్, ఎన్ఆర్ఐ



రాజ్‌కుమార్, ఎస్ఐ నవీన్‌కుమార్, ఎంపివో చదువుల సత్యనారాయణ, సూపరిండెంట్ రవికుమార్, సీనియర్ అసిస్టెంట్లు వీరన్న బాస్కర్, పీఈటిలు అయిలయ్య, స్వప్న, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, రాజేంద్రప్రసాద్, రమేష్, ప్రవీణ్‌కుమార్, సంతోష్, దిలీప్, నరేష్, యాస్మిన్, సుమలత, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం : జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న



**నల్లబెల్లి, మే 15, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత 9 సంవత్సరాలుగా దేశంలోని ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను మద్దతు ధర కల్పించడమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని స్థానిక జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు చెట్టుపెల్లి మురళీధర్‌రావు అధ్యక్షతన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పెద్ది స్వప్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రైవేటు కొనుగోలు కేంద్రాల కంటే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధర లభించడంతో పాటు పారదర్శకత ఉంటుందని అన్నదాతలు ఎలాంటి దళారుల వద్దకు వెళ్లకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం, ఎంపిటిసి జన్ను జయరావు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షురాలు గోనెల పద్మ నరహరి, మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్, స్థానిక రైతు కోఆర్డినేటర్ పోతునూరి సుభాష్, రామారావు, పిఎసిఎస్ డైరెక్టర్లు బత్తిని మహేషన, కొనకటి వీరమల్లు, సీఈవో నాగెల్లి మొగిళి, నాయకులు, రాంబాబు, హైమద్, సదయ్య, సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

**గుండ్లపహాడ్‌లో..**

మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో సోమవారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్లు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

## దూర ప్రాంతాలకు వెళ్లి సరుకులను విక్రయిస్తే రవాణా ఖర్చులు

**దుగ్గొండి, 15, ప్రభాతవార్త**



రైతులు ఆరుకాలం కష్టపడి పండించిన సరుకులను దూర ప్రాంతాలకు వెళ్లి విక్రయిస్తే రవాణా ఖర్చులు అవుతా యయని సొసైటి చైర్మన్ సుకినె రాజేశ్వర్‌రావు అన్నారు. మండలంలో తిమ్మంపేట గ్రామంలో సోమవారం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రైవేటు వ్యాపారస్తుల వద్దకు వెళ్లిన విక్రయిస్తే తూకంలో మోసాలు జరుగుతాయన్నారు. దగ్గరలో ఉన్న కొనుగోలు కేంద్రాలను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఉంటుందన్నారు. రైతులు సరుకులు అమ్మిన వెంటనే అకౌంట్‌లో డబ్బులు పడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోడెం విద్యాసాగర్, కొర్ర మధు, ఎంపిటిసి మాలోతు చంద్రునాయక్, డైరెక్టర్లు కోమాండ్ల సూరయ్య, నరహరి భాస్కర్‌రెడ్డి, నరహరి సునిత రాజ్‌కుమార్, అజ్మీర సాంబయ్య, ఉపసర్పంచ్ కత్తియాకాంబ్రం, తోటకూరి రాజు, దొనపాటి జనార్ధన్‌రెడ్డి, సీఈవో రాజయ్య, సిబ్బంది సోమ ఓంకార్, సుదాకర్, రజిని, రంగయ్య, రైతులు పాల్గొన్నారు.

కాగా మండలంలోని దుగ్గొండి, ముద్దునూరు, పోలారం, గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఆర్వో సంపత్‌కుమార్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రం ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. రైతులు పండించిన పంటకు మద్దతు ధర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ బట్టు పైడయ్య, డైరెక్టర్ కొంగరి స్వరూప, సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి, ఎంపిటిసి కొంగరి అరుణ రవి, ఎఇవో హనుమంతు, సీఈవో బిక్షపతి, సిబ్బంది రాజాబాబు, రవి, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు అమీనాబాద్ సహకార సంఘం పరిధిలోని అమీనాబాద్, తిమ్మరాయినిపహాడ్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి సొసైటి చైర్మన్ మురహరి రవిలు ప్రారంభించారు. అలాగే గ్రామీణ పేదరిక నిర్మూళన సంస్థ ఆధ్వర్యంలో పాపయ్యపేట గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏపిడి ముత్యం శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మెనేజర్ సరితలు ప్రారంభించారు. కాగా చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో పాపయ్యపేట, ఎల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సొసైటి చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్య దళారులను నమ్మి మోసపూకడదన్నారు. రైతులు తమ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పాల్పడుతున్నందున ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పెండ్లి మల్లయ్య, సర్పంచ్ సిద్దెన రమేష్, సాయిలు, ప్రదీప్‌కుమార్, ఆర్ఎస్ఎస్ గ్రామ కన్వీనర్ అమ్మ రాజేష్, అలాగే పాపయ్యపేటలో సర్పంచ్, ఎంపిటిసిలు లక్ష్మీ, రమాదేవిలు, ఉపసర్పంచ్ వెంకటేశ్వర్లు, సొసైటి చైర్మన్ మజ్జిగ రాంబాబు, ఆశాజ్యోతి మండల సమాఖ్య అధ్యక్షురాలు హైమ, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని అమీ నాబాద్ గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్ర పక్కాభవన నిర్మాణ పనులు సోమ వారం ప్రారంభమ య్యాయి. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతి సబ్‌సెంటర్‌కు పల్లె దావఖాన ద్వారా పక్కా భవనాన్ని మంజూరి చేసింది. ఈ మేరకు గ్రామంలో మంజూరైన భవన నిర్మాణ పనులను గ్రామ సర్పంచ్ సిద్దెన రమేష్ భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపకేంద్రాలకు పక్కా భవనాలు మంజూరికావడం సంతోషకరమన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి రావాలన్నారు. అలాగే వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని సరోజ, ఏఇ రత్నాకర్, ఎంపిటిసి కడారి సునిత, సాయిలు, సొసైటి చైర్మన్ మురహరి రవి, మాజీ సర్పంచ్‌లు సిద్దెన మల్లేషం, బండి బాలరాజు, ఉపసర్పంచ్ లింగస్వామి, దారావత్ రాములు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడుహరీష్‌పాల్గొన్నారు.

## రాష్ట్రంలో క్రీడల ప్రోత్సాహానికి సీఎం కప్

**నెక్కొండ, మే 15, ప్రభాతవార్త**



మండల కేంద్రంలో గల విద్యోదయ స్కూల్ గ్రౌండ్‌లో సీఎంకప్ క్రీడా పోటీలను ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగాని సూరయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్, సర్పంచ్‌లు మాదాసు అనంతలక్ష్మి రవి, ఎండి.పాషా, శైలజ, ప్రభాకర్, స్వాతి, రమేష్, ఎంఆర్వో డీఎస్ వెంకన్న, సీఐ హతిరాం, ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, ఎంపివో పర్వీన్, ఎంఇవో రత్నమాల, పంచాయతీ సెక్రటరీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# యువత సేవా గుణం కలిగి ఉండాలి

**ఏటూర్‌నాగారం బ్లెడ్ డోనర్స్‌ను అభినందించిన ఎమ్మెల్యే సీతక్క**

ఏటూర్‌నాగారం, మే 15, ప్రభాతవార్త: యువత సేవా గుణం కలిగి ఉండాలని ఏటూర్‌నాగారంలో బ్లెడ్ డోనర్స్ చేస్తున్న సేవలను మారుమూల గిరిజన ప్రాంతాలలో ఆపదలో అండగా వారు చేస్తున్న సేవలు అభినందనీయమని ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఏటూర్‌నాగారంలో జరిగిన కార్యక్రమంలో బ్లెడ్ డోనర్స్ సభ్యులు సయ్యద్ వాహిద్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవలు మునుముందు ఇలాగే కొనసాగించాలని, పేద ప్రజలకు సేవ చేసే వారికి ఎప్పుడు అండగా ఉంటానని ఈ సందర్భంగా సీతక్క తెలిపారు.



# ములుగులో సిఎం కప్-2023 క్రీడోత్సవాలు

**ప్రారంభించిన ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

ములుగు, మే 15, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్-2023 క్రీడోత్సవాలను ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. ములుగు మండలంలోని జాకారం లో జరిగిన క్రీడల ప్రారంభోత్సవంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య తో కలిసి ప్రారంభించారు. సిఎం కప్ క్రీడలను ఈ నెల 15 వ తేదీ నుండి 17 వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తో పాటు అథ్లెట్స్ మరియు ఇండోర్ గేమ్స్ నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం సిఎం కప్ 2023 క్రీడలను నిర్వహిస్తుందని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించిన కేసిఆర్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ములుగు మండల పరిషత్ డెవలప్ ఆఫీసర్ ఎండీ. ఇక్బాల్, ములుగు మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, మండల పరిషత్ ఆఫీసర్ రహీం, సర్పంచులు, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# గిరి దర్బార్‌లో గిరిజనుల వినతులు



ఏటూర్‌నాగారం, మే 15, ప్రభాతవార్త: స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్‌లో గిరిజనులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ పలు వినతులను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అంకిత్‌కు వినతులు సమర్పించారు. ఈ సందర్భంగా మంగపేట మండలం, చుంచుపల్లి గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేయాలంటూ కోరం అప్పయ్య వినతిపత్రం అందజేశారు. తుడుం దెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు కబ్బాక శ్రావణ్‌కుమార్; కొమరంభీం స్మృతివనంకు భూమిని కేటాయించాలని, తాడ్వాయి మండలం పడిగాపూర్ గ్రామానికి చెందిన మైత లక్ష్మయ్య వైద్య ఖర్చుల నిమిత్తం ట్రైబల్ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ, ఏటూర్‌నాగారంలోని ఏపిఆర్‌జేసీ మహిళా కళాశాల ఆకులవారి ఘన్‌పూర్ ప్రిన్సిపల్స్‌ను తొలగించి వేరే ప్రిన్సిపల్స్‌ను నియమించాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోడెం బాబు పీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు గిరిజనులు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ వసంతరావు, డిడి పోచం, ఏఓ దామోదం స్వామి, ఎస్ఓ రాజ్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్, డిప్యూటి డిఎం అండ్ హెచ్ఓ క్రాంతి కుమార్, రమణ, భారతి, ఐటిడిఏ మేనేజర్ శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన సిఎం కప్ క్రీడోత్సవాలు

ఏటూర్‌నాగారం, మే 15, ప్రభాతవార్త: స్థానిక జెడ్పిఎస్ఎస్ క్రీడా మైదనానంలో మండల స్థాయి సీఎం కప్ 2023 క్రీడోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమైయ్యాయి. ఈ సందర్భంగా క్రీడోత్సవాలను జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబి సలీం, సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిటిసీ అంతటి విజయ నాగరాజు, ఎంపిడిఓ కుమార్, తహసీల్దార్ లక్ష్మణ్, క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు సీఎం కప్ క్రీడలు ఈనెల 17 వరకు కొనసాగుతాయని, క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా మరియు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొనాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు క్రీడాకారులు ఖోఖో, వాలీబాల్, కబడ్డి, ఫుడ్ బాల్, అథ్లెటిక్స్ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు, ప్రజా ప్రతినిధులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ములుగు వార్త

### డబుల్ బెడ్రూం ఇళ్లకై కలెక్టరేట్ ముందు నిరసన

**పనులు పూర్తిచేసి అర్హులకు కేటాయించాలి**

**ప్రజా సంఘాల జేఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి**



ములుగు, మే 15, ప్రభాతవార్త : అర్హులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ప్రజా సంఘాల జేఏసి అధ్యక్షుడు ముంజాల బిక్షపతి ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం జిల్లా అడిషనల్ కలెక్టర్ వై.వి గణేశ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను రెండు నెలల్లో పూర్తి చేసి అర్హులైన లబ్దిదారులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. భూపాలపల్లి జిల్లాలో మొదటి విడత డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణం పూర్తి అయి రెండవ విడత కూడా పూర్తి కావస్తుందని తెలిపారు. ములుగు జిల్లాలో మొదటి విడత డబుల్ బెడ్రూం ఇళ్ల నిర్మాణమే ఇంకా పూర్తి కాలేదని ఆయన పేర్కొన్నారు. ములుగు లోని మొదటి విడత డబుల్ బెడ్రూం ఇళ్లు పూర్తిచేసి రెండవ విడతలో 500 ఇండ్లు మంజూరు చేయాలని ఆయన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో మొలుగోజు రత్న, గద్దల లక్ష్మీ, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ ఉపకేంద్రం పనులను అడ్డుకుంటున్న ఫారెస్టు అధికారులు



ఏటూరునాగారం రూరల్, ప్రభాతవార్త : మండలంలోని చిన్న బోయినపల్లి గ్రామంలో విద్యుత్ ఉపకేంద్రం పనులను అడ్డుకుంటున్న ఫారెస్టు అధికారులపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని చిన్నబోయినపల్లి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సోమవారం ఉప కేంద్రం వద్ద ఫారెస్టు అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ .. మండలంలోని చిన్నబోయినపల్లి, పెద్ద వెంకటాపురం, రాయబంధం, హనుమాన్ నగర్, శివాపూర్, గోగుపల్లి, లింగాపూర్, షాపెల్లి, దొడ్ల కొత్తూరు, దొడ్ల, మల్యాల, కొండాయి, ఐలాపూర్ తదితర మారుమూల ఏజెన్సీ గ్రామాల ప్రజలు గత 15 సంవత్సరాలుగా కరెంటు కోతలతో సతమతమవుతున్నారు. వర్షాకాలం సీజన్ వచ్చిందంటే నిత్యం కురుస్తున్న వర్షాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి అనేక గ్రామాలు అంధకారంలో ఉండటమే కాకుండా కొన్ని గిరిజన గ్రామాలలో గిరిజన వాసులు రాత్రి వేళలో క్రింద నిద్రిస్తున్న సమయంలో విషసర్పాలు కాటుకు బలైన సందర్భాలు సైతం ఉన్నాయని, విద్యుత్ కోతలతో సమతమవుతున్న ఆయా గ్రామాల ప్రజలు వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, జడ్పీచైర్మన్ ములుగు ఎమ్మెల్యే దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళడం జరిగిందని, దీనిపై స్పందించిన జడ్పీ చైర్మన్ ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. సబ్ స్టేషన్ స్థలానికి సంబంధించిన గ్రామస్తులు 98 సర్వే నెంబర్లు 30 గుంటల స్థలాన్ని అదికారులకు కేటాయించడం జరిగిందని, సబ్ స్టేషన్ పనులు ప్రారంబించాలని రెండు రోజులలో ఉప కేంద్రం పనులకు క్లియరెన్స్ ఇవ్వాలని లేని పక్షంలో ఈ నెల 16వ తారీఖున ఐదు గ్రామపంచాయతీలకు సంబంధించిన ప్రజలు చిన్నబోయినపల్లి 163 జాతీయ రహదారిపై 10వేల మందితో ఆందోళన కార్యక్రమం చేయక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్షుడు వడకాపురం సారయ్య, ఏటూరునాగారం వైస్ ఎంపీపీ తుమ్మ సంజీవరెడ్డి, చిన్నబోయినపల్లి గ్రామ సర్పంచ్ చేల లక్ష్మీవినయ్, ఎం.డి.యాకూబ్, తుమ్మ నరసింహారెడ్డి, గుంగు యాకుబ్‌రెడ్డి, దూడ సోమయ్య, గంట నారాయణ, ఎస్కె అక్బర్‌పాషా, కళ్ళ వెంకన్న, బట్టు హనుమంత్, శ్రీరామ్ నాగేంద్ర, స్వాతి, రాంరెడ్డి, వెంకన్న, శరత్, సురేష్, రవి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బడులకు భద్రతపై విద్యాశాఖ ఫోకస్

## ఎంఒఎంబి స్కూళ్లకు విలువైన వస్తువులు

## వస్తువుల భద్రతకు పాఠశాలల్లో వాచ్‌మెన్‌లు

## ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి



**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

ములుగు జిల్లాలోని 9 మండలాలలోని బడుల భద్రతపై ములుగు విద్యాశాఖ ప్రత్యేక దృష్టి పెట్టింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు – మన బడిలో ఎంపికైన పాఠశాల్లో లక్షల రూపాయల విలువైన వస్తువులను సరఫరా చేసింది. ప్రధానంగా డిజిటల్ టీవీలు, డెస్క్ బెంచీలు, గ్రీన్ బోర్డు లతో పాటు విలువైన వస్తువులను అందజేసింది. వేసవి సెలవుల్లో పాఠశాలల్లో ఎవరు ఉండనందున వీటిని దొంగల బారి నుండి కాపాడేందుకు ములుగు విద్యాశాఖ అధికారి జి. పాణిని, క్వాలిటి కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డిలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. వేసవి సెలవుల ప్రకటనకు ముందే ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సంబంధిత పోలీస్ స్టేషన్‌ల ఎస్‌హెచ్ఓ లకు పాఠశాల భద్రతపై వారికి తెలియపరచాలని సూచించారు. పోలీసులు రాత్రి పగలు పెట్రోలింగ్ నిర్వహిస్తూ పాఠశాలలోని వస్తువులకు భద్రత కల్పించారు. ఈ నేపథ్యంలో మన ఊరు–మన బడి పాఠశాల ఎంపికైన 125 పాఠశాలల్లో 12 రకాల మౌళిక సదుపాయాల కల్పన జరుగుతుంది. వేసవి కాలం సెలవుల్లో విలువైన వస్తువులను రక్షించడానికి ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆదేశం మేరకు జిల్లాలోని 33 ఉన్నత పాఠశాలలు, 1 ప్రాథమికోన్నత పాఠశాల, 7 ప్రాథమిక పాఠశాలలు మొత్తం కలిపి 41 పాఠశాలలలో డే అండ్ నైట్ వాచ్ మెన్ ను పూర్తి తాత్కాలిక పద్ధతిలో నియమించుకొనుటకు అనుమతి లభించింది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఎస్ఎంసి కమిటీ తీర్మాణం మేరకు వాచ్ మెన్‌లను నియమించడం జరుగుతుంది. వాచ్ మెన్ స్థానికుడై ఉండాలని, సత్ప్రవర్తన కలిగి ఉండాలని, పాఠశాల పున: ప్రారంభమయ్యే వరకు విధుల్లో ఉండాల్సి ఉంటుంది. డే అండ్ నైట్ వాచ్ మెన్‌కు నెలకు వేతనం రూ. 5 వేలు లభిస్తుందని విద్యాశాఖ పేర్కొంది. వీరు డిజిటల్ టీవీలు, గ్రీన్ బోర్డులు, విద్యార్థుల డ్యూయల్ డెస్క్ బెంచీలు, ఉపాధ్యాయుల కుర్చీలు, బల్లలు, గ్రంథాలయ పుస్తకాలు, బ్యాటరీ ఆఫ టాప్స్, మరుగు దొడ్లు, సోలార్ ప్యానెల్స్, మంచి నీటి వనరు, పెయింటింగ్స్ మరియు విద్యుత్ పరికరాలు మొదలైన వాటిని కాపాడాల్సి ఉంటుందని విద్యాశాఖ తెలిపింది.

# సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే నన్నపునేని

**ప్రభృాతవార్త– పోచమ్మమైదాన్:**

తెలంగాణ ప్రభుత్వం ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ క్రీడలకు పెద్దపీట వేస్తూ తెలంగాణ క్రీడా సంబురాలలో భాగంగా సోమవారం గ్రేటర్ వరంగల్ మహానగరంలోని ఒసిటి ఇండోర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ 2023 క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. క్రీడాకారులకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లవేళలా తోడుగా ఉండి ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు జాతీయ స్థాయిలో గొప్పగా రాణించి రాష్ట్రానికి, ఓరుగల్లు నగరానికి ఎన్నో విజయాలు అందించాలని ఎమ్మెల్యే



కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పస్కుల బాబు, ఓని భాస్కర్‌జిల్లా స్పోర్ట్స్ అధికారులు, ఎంఆర్వో, బల్దియా డిప్యూటి కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు గడ్డమీది రాజేష్, ఇతర స్పోర్ట్స్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# బల్దియా కౌన్సిల్ సమావేశంలో కార్పొరేటర్ల అసంతృప్తి

## డివిజన్లలో నత్త నడకన అభివృద్ధి పనులు

## వేగం లేని పట్టణంలో ప్రగతిపై విమర్శలు

## కొన్ని చోట్ల ప్రారంభోత్సవాలకే పరిమితమైన అభివృద్ధి పనులు

## అసహనం వ్యక్తం చేస్తున్న పలువురు కార్పొరేటర్లు

## మేయర్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం

## సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, బల్దియా ఇంచార్జి కమీషనర్ కలెక్టర్లు



**ప్రభాతవార్త– పోచమ్మమైదాన్:**

వరంగల్ బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో సోమవారం నగనర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం వాడివేడిగా జరిగింది. ఈ సందర్భంగా కౌన్సిల్ ముందుంచిన ఎజెండా అంశాలు నిదులను సంబందించిన వివరాలు అందరి సమక్షంలో వివరించడం జరిగింది. ఈ సందర్భంగా మొదటి కౌన్సిల్ సభను ఉద్దేశించి మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ మహానగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగంలో ఔట్సోర్సింగ్, మల్టీపర్పస్ వర్క్ కాంట్రాక్ట్ బేసిస్ 452 మంది కార్మికులకు ప్రభుత్వం ఇతరుల ప్రకారం మే నుండి పారితోషికం పెంచుట క్రీడా విభాగంలో ఇండోర్ స్టేడియం ఔట్సోర్సింగ్ పద్ధతిన పనిచేస్తున్నటువంటి బ్యాట్మెంటెన్, జూడో కోచ్‌ల పరిమితి పొడిగించుట అలాగే ఇంజనీరింగ్ విభాగంలో మూడవ వార్డులో సీసీ రోడ్లు, బాక్స్ డ్రైయిన్, నిర్మించుటకై 150.00లక్షల నిధులు కేటాయింపు మహానగర పాలక సంస్థ పరిధిలో వివిధ ప్రాంతాలలో పాత పైప్‌లైన్ తొలగించి వాటి స్థానంలో కొత్త పైప్‌లైన్ వేయుటకు గాను 385.50 లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి పరిపాలనపరమైన మంజూరి డ్యామేజ్డ్ ఫీడరీ మేయిన్స్ ట్రంక్ మేయిన్స్‌ను మార్చుటకు గాను రూ. 257.00లక్షలతో 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి చేపట్టుటకు గాను అదేవిధంగా వరంగల్ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కాకతీయ సప్తాహం వేడుకలు భ్రుత్వం వారి ఆదేశానుసారం 7 రోజుల కార్యక్రమం జరపవలిసిందిగా మంత్రివర్యులు ఇద్దరు జిల్లా కలెక్టర్ పోలీస్ కమీనర్, జిల్లా పౌర సంబంధాల శాఖ సమావేశం నందు ప్రతిపాధించారు. కాకతీయ సప్తాహం కార్యక్రమాలు వరంగల్ మహానగరపాలక సంస్థ ద్వారా రూ. 9980052 లక్షలతో మున్సిపల్ సాధారాణ నిధుల నుండి చేపట్టుట చివరిగా గల్దియా పరిధిలో పాడైపోయిన వివిధ డయా ఇంచుల స్లూయిస్ వాల్వ్‌లను మార్చుటకు 15వ ఆర్థిక సంఘం నిధుల నుండి రూ. 2082000 లక్షలతో టెండర్ పిలుచులకు పరిపాలనపరమైన మంజూరి నిమిత్తము మేయర్ కమీషనర్‌లు తీసుకున్న నిర్ణయాన్ని అందరి సమక్షంలో కౌన్సిల్ సమావేశంలో ఆమోదించడం జరిగింది. అనంతరం కౌన్సిల్ సమావేశంలో పలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ నగరంలోని పలు డివిజన్లలో నీటి సరఫరా సమస్యలు పట్టణ ప్రగతిలో నిలిచిపోయిన అభివృద్ధి పనులు, మిషన్‌భగీరథ ద్వారా పైప్‌లైన్ల లీకేజీల వల్ల నీరు కలుసితం అవడమే కాకుండా కొన్ని చోట్ల రోడ్ల మీద నీరు నిలవడం వల్ల మంచినీరు కలుషితమై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా కొన్ని ప్రాంతాలలో తాగునీరు వచ్చినప్పటికీ కొద్దిసేపు మాత్రమే మంచినీళ్లు వస్తున్నాయని దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అంతేకాకుండా నగరంలోని కొన్ని డివిజన్లో మాత్రమే అభివృద్ధి పనులు జరుగుతున్నాయని పలువురు కార్పొరేటర్లు వారు సమావేశంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యంగా డివిజన్లో సుమారు 15 నెలలుగా కొన్ని చోట్ల కొబ్బరికాయలు, ఇట్టి ప్రారంభోత్సవం చేసిన అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకు పరిమితమయ్యాయని బల్దియా నిధులు లేవనే ఆరోపణల మధ్య కాంట్రాక్టర్లు కూడా ముందుకు రావడం లేదని ఒక వేళ కొన్ని చోట్ల పనులు పూర్తయినప్పటికి ఇప్పటి వరకు బిల్లులు కాంట్రాక్టర్లకు చెల్లించకపోవడం వల్ల అభివృద్ధి పనులు ఎక్కడిక్కడే ఆగిపోతున్నాయని కార్పొరేటర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర డిప్యూటి మేయర్ రిజ్వానా శమీమ్ మసూద్, కార్పొరేటర్లు బల్దియాలోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు, పబ్లిక్ హెల్త్, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, ఎన్‌పీడీసీఎల్, వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలి



**భూపాలపల్లి, మే15, ప్రభాతవార్త**

పోలీస్‌స్టేషన్‌కు సమస్యలతో వచ్చే బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ సురేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదివస్ కార్యక్రమంకు వచ్చిన 17 పిర్యాదులను స్వీకరించి, వారికి సత్వరమే న్యాయం జరిగేలా చూడాలని సంబందిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.

# ములుగు వైకుంఠధామం పనులు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య



**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా కేంద్రంలోని వైకుంఠధామం నిర్మాణ పనులను ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైకుంఠధామం నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. వైకుంఠధామానికి రోడ్డు నిర్మాణాలు సజావుగా ఉండాలని సూచించారు. వైకుంఠధామం వద్ద నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచ్‌ని, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ములుగు తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, సర్పంచ్ బండారి నిర్మల హరినాథ్, కార్యదర్శి సిరంగి మహేందర్ తదితరులు ఉన్నారు.

# అక్రమార్జనకు అడ్డాగా వరంగల్ ఎనుమాముల మార్కెట్

## అధికారులతో దళారుల కుమ్మక్కు ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి

## జీరో దందాతో రైతులకు కుచ్చుటోపి



**ప్రభాతవార్త–పోచమ్మమైదాన్**

వరంగల్ వ్యవసాయ మార్కెట్లో జరుగుతున్న అక్రమాలు,అధికారులతో కుమక్కై మధ్యవర్తిగా ఉన్న దళారుల అక్రమార్జన పై తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సోమిడి శ్రీనివాస్, ప్రదాన కార్యదర్శి ఓదెలు రాజయ్యలు జెడిఎం సంయుక్త సంచాలకులు ఈ.మల్లేషంకు సోమవారం మెమొరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే 2వ అతి పెద్ద వ్యవసాయ మార్కెట్‌గా వరంగల్ ఎనుమాముల మార్కెట్ పేరుగాంచిన మార్కెట్‌కు రైతులు తాము పండించిన ప్రతి పంటను అమ్ముకోడానికి పక్క జిల్లాలైన నల్గొండ, ఖమ్మం, కరీంనగర్ ఇతర రాష్ట్రాల నుంచి కూడా రైతులు పెద్ద సంఖ్యలో పత్తి, మిర్చి అపరాలు తీసుకొస్తూ విక్రయాలు చేస్తుంటారు.మధ్యవర్తిగా ఉన్నా కొందరు వ్యాపారులు మార్కెట్ అధికారులతో కుమ్మక్కై మార్కెట్‌కు రోజు వచ్చే లక్షల రూపాయాల అదాయాన్ని రాకుండా చేయడానికి జీరో పార్టీలుగా అనగా తెళ్ళకమ్మ పై పట్టీలు పెడుతూ గత కొంతకాలంగా మార్కెట్ ఆదాయాన్ని తగ్గేవిధంగా ప్రయాత్నాలు కొనసాగిస్తూ ఉన్నారు.అంతేకాకుండా ఇటీవల మార్కెట్‌లో అక్రమాలు జరుగుతున్నట్లుగా పత్రిక, ప్రసార మాధ్యమాలలో వార్తలు వస్తున్నా అధికారులు ఏ మాత్రం పట్టించుకోకపోవడంతో అధికారుల పర్యవేక్షణ లోపంతో పాటు కొందరు వ్యాపారుల దళారీ వ్యవస్థ ధన దాహానికి మార్కెట్ మొత్తంగా రైతులు నష్టపోతున్నారని సదరు విషయాలపై సమగ్ర విచారణ జరిపి,దోషులపై తగు చర్యలు తీసుకోవాలని,మార్కెట్‌లో పనిచేసే ప్రతి ఒక్కరూ,రైతుల ప్రయోజనాలు కాపాడే విధంగా,సమన్వయంతో విధులు నిర్వహించేలా చూడాలని అంతేకాకుండా తక్షణమే అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రైతు సంఘం, ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ పక్షాన జెడిఎం సంయుక్త సంచాలకులు ఈ.మల్లేషంను ఈ సందర్భంగా కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఓదెలు రాజయ్య, సిరుల రవీందర్, జెండా అంబయ్య పాల్గొన్నారు.

# మినీ మహానాడుతో టిడిపికి పూర్వ వైభవం

**టిడిపి శ్రేణులు అభిమానులు వేలాదిగా తరలి రావాలి**

**టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్**



**వరంగల్ ప్రభాతవార్త మే 15:**
తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మినీ మహానాడుతో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ అన్నారు. సోమవారం వరంగల్ తూర్పు నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశంలో వక్తలు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అని నమ్మిన సిద్దాంతం కోసం తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసి తెలుగుదేశం పార్టీ వ్యవస్తాపక అధ్యక్షులు కీర్తిశేషులు విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మ శ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు శత జయంతి ఉత్స వాల్లో భాగంగా వరంగల్ పార్లమెంటఈ పరిదిలో మినీ మహనాడు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ స్థాపించా తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిందని రాష్ట్రానికి నిజమైన స్వాతంత్ర్యం తెచ్చిన ఘనత టిడిపికి దక్కిందని అన్నారు. తెలంగాణలో పోలీస్ పటేల్ పట్వారి వ్యవస్థ ఉండేదని ఆ వ్యవస్తను రద్దు చేసి మండల వ్యవస్థను తీసుకు వచ్చి ప్రజల వద్దకు పాలన తెచ్చిన మహనీయుడని అన్నారు. ఈ మహానాడుకు టిడిపి శ్రేణులు ప్రజలు నాయకులు కార్యర్తలు వేలాదిగా తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జివిఎల్ శ్రీధర్, నాగవెల్లి సురేశ్, బజ్జూరి వీరేశం, శిరబొయిన రాజు, సంపత్ కుమార్, పిట్ట సత్యనారాయణ, కంద్రాతి రాజు, అచ్చ లక్ష్మినారాయణ, అనుముల రాజు, గుర్రం నర్స య్య తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# అన్నదాతను మోసం చేస్తే పీడీయాక్ట్

**వరంగల్ పోలీస్ కమిషనర్ ఏ.వి.రంగనాథ్**



**వరంగల్ క్రైం ప్రభాతవార్త మే 15:**
వ్యవసాయ దారులను మోసానికి గురిచేసేవారిపై పీడీ కేసులు నమోదు చేస్తామని వరంగల్ పోలీస్ కమిషనర్ హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా వీణవంకు చెందిని రవిశెట్టి రవిబిబు వరంగల్ , కరీంనగర్ ఇల్లాలోని రైతన్న నుండి ధాన్యం కొనుగోలు చేసి వారికి ఇవ్వాల్సి న డబ్బులను ఎగవేతకు పాల్పడినందుకు నిందితుడిపై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిదిలో పోలీస్ కమిషనర్ తోలిసారిగా పిడీయాక్ట్ ఉత్తర్వులను జారీచేశారు. పోలీస్ కమిషనర్ జారీ చేసిన పీడీయాక్ట్ ఉత్తర్వులను కాజీపేట ఏసీపీ శ్రీనివాస్ నిందితుడికి సోమవారం కాజీపేట ఏసీపీ కార్యాలయంలో అందజేసి చర్లపల్లి జైలుకి తరలించారు. ఈ సందర్భంగా ఏసీపీ శ్రీనివాస్ వివరాలను వెల్లడిస్తూ నిందితుడు వరంగల్ కరీంనగర్ జిల్లాల్లో వ్యవసాయ దారుల నుండి సుమారు 6 టన్నుల వరి ధాన్యాన్ని డబ్బులు చెల్లించకుండా డబ్బు ఎగవేతకు పాల్పడటంతో, వ్యవసాయ దారులు పోలీసులకు ఇచ్చిన. ఫిర్యాదు ఆధారంగా ఎల్కతుర్తి, ముల్కనూరు, వంగర పోలీస్ స్టేషన్లలో నిందితుడిపై కేసులు నమోదు కావడంతో నిందితుడిపై పీడీయాక్ట్ ఉత్తర్వులు జారీ అయిందని అన్నారు. ఎల్కతుర్తి ఇన్స స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్.ఐ మహేందర్ పాల్గొన్నారు.

# సిఎం కప్ క్రీడా పోటీలను యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**క్రీడలను ప్రారంబించిన ఎమ్మెల్యే ఆరూరి రమేశ్**



**హసన్పర్తి ప్రభాతవార్త మే 15:**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రామీణ ప్రాంత క్రీడలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని వర్దన్నపేట ఎమ్మెల్యే వరంగల్ బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆరూరి రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాధమిక పాఠశాల ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సిఎం కప్ 2023 మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడాకారులను ప్రోత్స హించడంతో పాటు ఎరి నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో సిఎం కప్ 2023 కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ముందుగా మండల స్థాయిలో మూడు రోజులుగా అథ్లెటిక్, ఫుట్బాల్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర ఆటల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు, మండల స్థాయిలో గెలుపోందిన జట్లను జిల్లా పోటీలకు ఎంపిక చేస్తామని, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ క్రీడాకారులకు వారి ప్రతిభ కనబరిచేందుకు చక్కని వేదిక అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రేణిగుంట్ల సునీత, ఎంపీపీ సునిత, స్థానిక టిఆర్ఎస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, పిట్టల కుమారస్వామి, కందుకూరి చంద్రమోహన్, కిట్టన్న చెకిలం రాజేశ్వరరావు మాజీ జెడ్పిటిసి సుభాష్ గోడ యుగంధర్ కాంట్రాక్టర్ సంపత్ కుమారస్వామి మీసం రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.


# తరగతి గదుల నిర్మాణం ప్రారంభం

**భీమదేరపల్లి ప్రభాతవార్త మే 15:**
ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి సోమవారం మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ముల్కనూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నాలుగు గదుల నిర్మాణానికి ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవిలు ప్రారంభించారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణ చేసి పేద విధ్యార్థులకు నాణ్యమైన విధ్యను అందించడం కోసం సకల సౌకర్యాలు కెసిఆర్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్ బాస్కర్, ఇంచార్జి ఎంఈవో వెంకటేశ్వర్లు, ముల్కనూర్ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, ఎంపిటిసి అప్పని పద్మ, బిక్షపతి, ఎస్ఎంసి చైర్మన్ గుడికందుల పూర్ణచందర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# స్టేట్ ర్యాంకర్ వర్షితా నందును సన్మానించిన ఎమ్మెల్యే

**హసన్పర్తి ప్రభాతవార్త మే 15:**
హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన ఎలకరాజు వర్షితా నందు ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే ఆరూరి రమేష్ సోమవారం వర్షితానందును ఘనంగా సన్మాంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వర్షతా నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్స రం పరీక్షా ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. పేదరికంలో పుట్టినప్పటికీ పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించడం పట్ల ఆయన వర్షితానందును ప్రశంసించారు. ప్రతి విద్యార్థి విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి వారి తల్లిదండ్రులకు వారు పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రేణిగుంట్ల సునీత, ఎంపీపీ సునిత, స్థానిక టిఆర్ఎస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, పిట్టల కుమారస్వామి, కందుకూరి చంద్రమోహన్, కిట్టన్న చెకిలం రాజేశ్వరరావు మాజీ జెడ్పిటిసి సుభాష్ గోడ యుగంధర్ కాంట్రాక్టర్ సంపత్ కుమారస్వామి మీసం రవీందర్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



# సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభించిన డిసిపి

**యువత క్రీడీలపై ఆసక్తి చూపాలి..జడిపటిసి వంగ రవి**

**యువత క్రమ శిక్షణకు క్రీడలు అవసరం..ఎంపిపి అనిత**

**భీమదేరపల్లి ప్రభాతవార్త మే 15:**
భీమదేరపల్లి మండల కేంద్రంలో సిఎం కప్ క్రీడాపోటీలను వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎమ్ఎ బారి ప్రారంబించారు. సోమవారం ఎంపిడివో ఎల్ బాస్కర్ ఆధ్వర్యంలో ఎంపిపి జక్కుల అనిత రమేశ్, అధ్యక్షతన ఏర్పాటు చేసిన క్రీడాపోటీల సమావేశానికి ముఖ్య అతిదిలుగా సెంట్రల్ జోన్ డిసిపి ఎమ్ఎ బారి,ఎసిపి శ్రీనివాస్ జడ్పిటిసి వంగ రవిలు హాజరయ్యారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ యువత అసాంఘిక కార్యక్రమాలపై దృష్టి పెట్టకుండా క్రీడలపై ఆసక్తి చూపాలని ఉన్నత అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలు అదిరోహించడానికి క్రీడలపై యువత ఆసక్తి చూపాలని అన్నారు. సాంకేతిక పరిజ్ఞాణం అభివృద్ధి చెందుతున్న తరుణంలో ఎలక్ట్రానిక్ పరికరాలతో క్రీడలపై ఆసక్తి చూపితే యువత మానసికంగా శారీరకంగా ఎదుగుదల ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ హరికృష్ణ నాయక్, ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్, ఇంచార్జి ఎంఈవో వెంకటేశ్వర్లు, ముల్కనూర్ ఎస్సై మహెందర్, సర్పంచులు ఎంపిటిసిలు పంచాయితీ సెక్రెటరీలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# మర్రి రవికుమార్కు నంది అవార్డు ప్రదానం



**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 15:**
మండల కేంద్రంలోని బాహుపేట గ్రామానికి చెందిన మర్రి రవికుమార్కు బంగారు నంది అవార్డు ప్రదానం జిసిఎస్ వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. వివిద రంగాల్లో నిష్ణాతులైన వారికి ఇచ్చే బెస్ట్ సోషల్ సర్వీస్ ఆవార్డు 2023 బంగారు నంది ఆవార్డును మర్రి రవికుమార్ ఆదివారం హైద్రాబాద్ రవింద్రభారతిలో సంస్థ చైర్మన్ .ఎస్ శ్రీనివాస్ రాజు ఎసిపి అసెంబ్లీ సెంట్రల్ జోన్ హైద్రాబాద్ రామదాస్ తేజవత్, ప్రముఖ నటి మైథిలి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సంధర్బంగా సర్పంచ్ డాట్ల రాముడు, యంపటిసి ఎలిగెటి ఇంద్రసేనారెడ్డి గ్రామస్తులు మండల వాసులు రవి కుమార్ను అభినందించారు.



జనగామ వార్త



# రైతులను మోసం చేస్తున్న రైస్‌మిల్లర్లు

- ప్రభుత్వం చెప్పేది ఒకటి.. మిల్లర్లు చేసేది మరొకటి
- ఆత్మహత్య చేసుకుంటామన్న రైతులు
- రోడ్డుపై ధాన్యం తగులబెట్టి నిరసన



స్టేషన్‌ఘన్‌పూర్, మే15 ప్రభాతవార్త : 41కిలోలు మాత్రమే ధాన్యం కాంటా వేయాలని అదనంగా ఒక్క కిలో ఎక్కువ తీసుకున్నా ఊరుకోమని విశ్వనాథపురం గ్రామ ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ధాన్యం బచ్చన్నపేట మండలంలోని దేవి రైస్‌మిల్లుకు పంపించడం జరుగుతుందని ఆ మిల్లు యజమాని 42కిలోలు ధాన్యం తూకం చేయాలని డిమాండ్ చేయడంతో సోమవారం మండలంలోని విశ్వనాథపురం గ్రామ ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు భూక్య విజయ్, దాసిలక్ష్మణ్ పురుగుల మందు డబ్బాను తీసుకవచ్చి అది తాగి ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు. రైతులు రోడ్డుపై ధాన్యం తగులబెట్టి నిరసన వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమానికి టీపీసీసీ కార్యదర్శి చేపూరి వినోద్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూండ్రు నవీన్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అసత్యపు మాటలతో రైతులను బురిడి కొట్టిస్తుందని ఎద్దేవా చేశారు. 41కిలోలు మాత్రమే కాంటా వేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచిస్తే రైస్‌మిల్లర్లు మాత్రం 42కిలోలు కాంటా వేయాలని డిమాండ్ చేయడం బాధాకరమన్నారు. అధికారులు మిల్లర్లు కుమ్మక్కై రైతుల నోట్లో మట్టికొడుతున్నారని ఆరోపించారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకునే రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బందులకు గురిచేస్తూ వారిని ఆత్మహత్యలకు ప్రేరేపించడం సిగ్గుచేటన్నారు. ఇకనైనా రాష్ట్ర సర్కారు, అధికారులు మొద్దునిద్ర నుంచి మేల్కొని రైతులకు న్యాయం చేయాలని వినోద్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ దాసి నర్సయ్య, రైతులు అక్కిరెడ్డి సంపత్‌రెడ్డి, విద్యాసాగర్‌రెడ్డి, భూక్య ఆము, మాలోతు కిరన్, భూక్య సుమన్, వాంకుడోతు సుగుణ, భూక్య బీకమ్మ, బుజ్జమ్మ, పోలె ఐలయ్య, దాసి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

-ఏసీపీ రఘుచందర్



స్టేషన్‌ఘన్‌పూర్, మే15 ప్రభాతవార్త : మండలంలోని చాగల్లు గ్రామంలో స్వాగత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఏసీపీ డి.రఘుచందర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ప్రమాదంలో గాయపడిన వారికి తలసేమియా వ్యాధితో బాధపడే వారికి ఆ రక్తం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఏసీపీ కోరారు. కార్యక్రమంలో వందయూనిట్ల రక్తం సేకరించడం జరిగిందని యూత్ అధ్యక్షులు కూన రాజు తెలిపారు. తమ యూత్ పరంగా క్రీడల్లో సమాజ సేవలో తమసహకారం ఎల్లప్పుడు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి రాజు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, గ్రామసర్పంచ్‌పోగుల సారంగపాణి, సర్పంచ్ పొన్నం రజిత రాజేష్, టీఆర్ఎస్ యూత్ గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న రాజేష్, వార్డుసభ్యులు, గ్రామస్తులు, యూత్‌సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు సన్మానం



స్టేషన్‌ఘన్‌పూర్, మే15 ప్రభాతవార్త : ఘన్‌పూర్ మండలంలోని సాయి వైష్ణవి కాలేజీలో జరిగినటువంటి షూటింగ్ బాల్ జాతీయ స్థాయికి ఎంపికై ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే పోటీలకు వెళ్లతున్నటువంటి అన్నెపు కుమార్, మాలోతు అఖిలను జనగామ జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా చైర్మన్ ఇనుగాల యుగేంధర్‌రెడ్డి, అధ్యక్షులు మందరమేష్, ఉపాధ్యక్షులు బొజ్జపల్లి సుభాష్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ షూటింగ్ బాల్‌లో కొద్దికాలంలోనే నేషనల్‌కు సీనియర్ విభాగంలో ముగ్గురు ఎంపిక కావడం చాలా సంతోషకరమన్నారు. లక్ష్యాన్ని చేరుకోవాలంటే క్రీడలకారులు పట్టుదలతో ప్రతీరోజు ప్రాక్టీసు చేయాలని తెలిపారు. నిరుపేదలైన క్రీడాకారులకు కావల్సి న అవసరాలు తీర్చుతామని వారు తెలియచేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పురామని రజాక్‌యాదవ్, రడపాక ప్రదీప్, భూక్య సుధీర్, నాయక్, పీఈటీలు సుధాకర్, చందర్, ఫకీర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు ట్రాలీ ఆటో దగ్ధం



జనగామ, మే15 ప్రభాతవార్త : జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్ వద్ద మున్సిపాలిటీకి సంబంధించిన పారిశుధ్య ట్రాలీ ఆటోవాహనం సోమవారం ఉదయం దగ్ధమైంది. జనగామలోని చంపక్‌హిల్స్ శివారులో ఉన్న డంప్ యార్డువద్దకు చెత్తను తరలిస్తుండగా ఆటో క్లచ్‌ప్లేట్స్ హీట్ కావడంతో ప్రమాదవశాత్తుగా ఆటోలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ట్రాలీలో ఉన్న డ్రైవర్ అప్రమత్తమై దిగిపోవడం వల్లపెనుప్రమాదం తప్పిందన్నారు.

## ఆంగ్ల భాషపై పట్టు సాధించాలి




పాలకుర్తి, మే15 ప్రభాతవార్త : గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులకు ఆంగ్ల భాష పట్ల భయాన్ని తొలగించి అభిరుచిని పెంచడానికి శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగపడుతాయని టీఎస్ యుటీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షుడు పి.చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో టీఎస్ యుటీఎఫ్ పూలే అధ్యయన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడు రోజుల ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల ముగింపు సమావేశం సంఘం మండల శాఖ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ జిల్లాలో రెండవ కేంద్రంగా పాలకుర్తిలో ఈ ఉచిత తరగతులను నిర్వహించామని, ప్రతీరోజు 75మంది విద్యార్థులు హాజరు కావడం అభినందనీయమని, వేసవి సెలవుల్లో సైతం నేర్చుకోవాలనే తపన వారిలో ఉందని, ప్రపంచ భాషగా ఆంగ్లంపై పట్టుసాధిస్తే ఉన్నత చదువులు చదువుకోవడానికి సులభం అవుతుందని, ప్రపంచంలో ఎక్కడైనా రాణించ గలుగుతారని అన్నారు. ఈసందర్భంగా మహాత్మా హెల్పింగ్ హాండ్స్ వ్యవస్థాపకులు గంటా రవీందర్, విద్యార్థులకు గ్రామర్ పుస్తకాలను అందచేశారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, సంఘం నాయకులు పోతుగంటి నర్సయ్య, సిహెచ్.రమేష్ కృష్ణమూర్తి, శాగ నర్సయ్య, కనకయ్య, త్రివిక్రమావు, శ్రీధర్, రషీద్,దీపక్, మధు, శ్రీనివాస్, తోట వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## సీఎం విన్నర్ కప్‌పోటీలు ప్రారంభం



రఘునాథపల్లి, మే15 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం క్రీడల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన సీఎం విన్నర్‌కప్ క్రీడా పోటీలు సోమవారం మండలకేంద్రంలోని సెయింట్ అల్ఫోన్స్ స్కూల్‌లో ప్రారంభం కాగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్ పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నేడు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో మండలస్థాయి క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రీడాపోటీల్లో అత్యుత్తమ క్రీడా నైపుణ్యం కనబరిచిన వారిని జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అందులో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ హాషీం, జనగామ రూరల్ సీఐ సంతోష్, ఎస్‌ఐ రఘుపతి, జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పోకల శివకుమార్, పంచాయితీ కార్యదర్శి భాస్కర్, పీఈటీ రాజు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహస్వామికి వెండి మకరతోరణాన్ని బహూకరించిన భక్తుడు



పాలకుర్తి, మే15 ప్రభాతవార్త : పాలకుర్తిలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో లక్ష్మీనరసింహస్వామికి వెండి మకరతోరణాన్ని సోమవారం మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన భక్తుడు బొబ్బల రమణారెడ్డి, రమాదేవి దంపతులు బహుకరించారు. మూడుకేజీల వెండి మకరతోరణం విలువ సుమారు రూ.2.50లక్షల విలువ ఉంటుందన్నారు. ఈసందర్భంగా భక్తుడు బొబ్బల రమణారెడ్డి మాటానడుతూ సోమేశ్వర స్వామి తమ ఇంటి ఇలవేల్పు అని, గతంలో స్వామివారిని దర్శించుకుని లక్ష్మీనరసింహస్వామికి వెండి మకరతోరణం చేయిస్తానని మొక్కుకున్నానని, కోరిక నెరవేరడంతో స్వామివారికి వెండి మకర తోరణాన్ని బహూకరించినట్లు తెలిపారు. స్వామివారికి ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం ఆలయ చైర్మన్ రామచంద్రయ్య శర్మ సమక్షంలో ఈవో లక్ష్మీప్రసన్నకు భక్తుడి సోదరుడు సొసైటీ చైర్మన్ అశోక్‌రెడ్డి లక్ష్మీ దంపతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పి.నవీన్, ఆలయ సిబ్బంది, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రీడలవల్ల మానసిక ఉల్లాసం కలుగుతుంది

## -ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్, మే15 ప్రభాతవార్త :
డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత హైస్కూల్ గ్రౌండ్స్ నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ మంత్రిత్వ శాఖ ద్వారా తెలంగాణ క్రీడా సంబరాలలో భాగంగా మండల స్పోర్ట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 15నుంచి 17వరకు మండలస్థాయిలో నిర్వహించే సీఎం కప్ 2023మండల స్థాయి క్రీడా పోటీలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాలీబాల్, బాక్సింగ్, ఫుట్‌బాల్ ఆడారు. అనంతరం స్థానిక ఎంపీపీ మండల స్పోర్ట్స్ కమిటీ చైర్మన్ కందుల రేఖగట్టయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాటా్లడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు దేశంలో ఎక్కడలేని విధంగా ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఈఎం కప్‌పేరిట క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతు ందని తెలిపారు. ఈనెల 15నుంచి 17వరకు మండల స్థాయిలో 22నుంచి 24వరకు జిల్లాస్థాయిలో 28నుంచి 31వరకు రాష్ట్రస్థాయిలో సీఎం కప్ 2023నరకీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కప్ ద్వారా 18రకాల క్రీడలు మండల స్థాయి, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. సీఎం కప్ లో భాగంగా మండలస్థాయిలో బాక్సింగ్, పుట్‌బాల్ (పు), కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ యువతి యువకులకు ఐదురకాల క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. క్రీడాకారుల మధ్య ఆరోగ్యవంతమైన పోటీ ఉండాలే తప్ప విద్వేషపూరితమైన పోటీ ఉండకూడదని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ టి.సురేష్‌కుమార్, ఎంపీటీసీ సింగ పురందయాకర్, గన్ను నర్సింహులు, తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఏసీపీ రఘుచందర్, సీఐ రాఘవేందర్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నోడల్ ఆఫీసర్ అజామోహినుద్దీన్, క్రీడల ఇన్‌చార్జి గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి,

## ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో జూనియర్ లెక్చరర్ల పోస్టుకు దరఖాస్తుకు ఆహ్వానం

జనగామ టౌన్, మే15 ప్రభాతవార్త :
జనగామ జిల్లాలోని మైనార్టీ రెసిడెన్షియల్ బాలుర కళాశాల జనగామలో పని చేసేందుకుగాను ఔట్‌సోర్సింగ్ ప్రాతి పదికన ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులు మ్యాథ్స్, ఇంగ్లీష్, జువాలజీ ఉద్యోగాల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి సయ్యద్ ఇస్మాయిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు దారులు సంబంధిత సబ్జెక్టులో 50శాతం మార్కులతో పీజీ పూర్తిచేసి బీఎడ్ అర్హత కలిగి 44సంవత్సరాల వయసులో ఉన్నవారు, బోధనలో మూడుసంవత్సరాల అనుభవం కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థులు జనగామ జిల్లాకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్హతలు నియమ నిబంధనలకు సంబంధించి వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయం జనగామలో సంప్రదించాలన్నారు. అభ్యర్థులు దరఖాస్తులను ఈనెల 16నుంచి 24తేదీ సాయంత్రం 4.30గంటలలోపు నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని రూం నెంబర్ ఎఫ్-25నందుగల జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ కార్యాలయంలో సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 9603628326 / 9951933034నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్‌రావు



పాలకుర్తి, మే15 ప్రభాతవార్త :
మండలంలోని వల్మిడి బీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పంగ సైదులు కుమారుడు అఖిల్-మమత వివాహ రిసెప్షన్‌కు ఎర్రబెల్లి చారిటబుల్‌ట్రుస్టు చైర్‌పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మదార్, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, సర్పంచ్‌లు వి.యాకాంతరావు, సైదులు మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మాచర్ల ఎల్లయ్య, ఉపసర్పంచ్ నీరటి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పల్లె ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సత్కారం



నర్సంపేట, మే 15, ప్రభాతవార్త
పల్లె పల్లె ఓబిసి ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని నర్సంపేట నియోజకవర్గంలో విజయవంతం చేసినందుకు గాను వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయంలో నర్సంపేట ఓబీసీ మోర్చా నియోజకవర్గ కో ఆర్డీనేటర్ మండ కార్తీక్‌ను పరకాల మాజీ శాసనసభ్యులు మొలుగూరి భిక్షపతి, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు అడిగె రాజు, వరంగల్ జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షులు కందిమల్ల మహేష్ శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండ కార్తీక్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డికి, నియోజకవర్గ కన్వీనర్ నరసింహరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌కి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శలకు, బిజెపి పార్టీ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు, శక్తి కేంద్ర ఇన్చార్జిలకు, బూత్ అధ్యక్షులకు కృతజ్ఞతలు తెలుపుతూ, పార్టీ నాకు ఏలాంటి బాధ్యతలు ఇచ్చిన నా వంతు కృషి చేస్తాననీ,పార్టీ ఎదుగుదలకు తోడ్పడతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా కమిటీ సభ్యులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారిని కలిసిన ఫర్టిలైజర్స్ అసోసియేషన్

చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త
నూతన ఫర్టిలైజర్స్ అసోసియేషన్ కమిటీ సోమవారం మండల వ్యవసాయాధికారి నారాయణను ఫర్టిలైజర్స్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ నూతన మండల కమిటి ఇటీవలే ఏర్పడింది. ఈ మేరకు కమిటీ అధ్యక్షుడు బుర్రి యాదగిరి ఆధ్వర్యంలో వారంతా వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి శాలువాతో సన్మానించారు. అనంతరం పలు విషయాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లింగాల సంతోష్, కార్యదర్శి సురేష్, గౌరవ అద్యక్షులు బొడిగె దశరథం, రాకం దేవేందర్, సోషల్‌మీడియా సభ్యుడు రామకృష్ణ, కమల్‌గౌడ్, క్రాంతికుమార్‌గౌడ్, తదితరులు ఉన్నారు.

పాలకుర్తి వార్త

## రామప్పకుంట నుంచి మట్టితరలింపు

## "వార్త" కు స్పందన

### -పూర్తివిచారణ జరపాలని ఎమ్మార్వోకు కలెక్టర్ ఆదేశం



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :
రామప్పకుంట నుంచి ఓ కాంట్రాక్టర్ ఏకంగా ప్రొక్లయినర్ పెట్టి టిప్పర్లతో అక్రమంగా మట్టిని తరలిస్తుండగా "రామప్ప కుంటను వదలట్లేదు" అనే శీర్షిక సోమవారం "వార్త"కథనంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య పూర్తి విచారణ జరపాలని ఎమ్మార్వోకు ఆదేశాలు జారీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మార్వో రామప్పకుంటను సందర్శించి పరిశీలించి సదరు కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా మట్టితవ్వకాలకు సంబంధించి అనుమతి పత్రాలు చూపించాలని కాంట్రాక్టర్‌ను అడగడంతో ఇరిగేషన్ డీఈ వద్ద ఉన్నాయని తెలుపగా మంగళవారం ఇరిగేషన్ అధికారులతో కలిసి విచారణ చేస్తామని అప్పటివరకు ఎలాంటి పనులు చేయవద్దని సదరు కాంట్రాక్టర్‌ను ఎమ్మార్వో హెచ్చరించారు.

## పీఎం విశ్వకర్మ కౌశిల్ సమ్మన్ సభకు తరలిన విశ్వకర్మ బీజేపీ కార్యకర్తలు



జనగామ కల్చరల్, మే15 ప్రభాతవార్త :
ఛలో హైదరాబాద్ బీజేపీ విశ్వకర్మ సెల్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహిస్తున్నటువంటి పీఎం విశ్వకర్మ కౌశిల్ సమ్మన్ సభ నాచారం(మల్లాపూర్)కు జనగామ జిల్లాకేంద్రం నుంచి విశ్వకర్మ బీజేపీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈసందర్భంగా జనగామ జిల్లా నుంచి జిల్లా విశ్వకర్మ సెల్ కన్వీనర్ దిగోజు సాంబచారి ఆధ్వర్యంలో విశ్వకర్మ బీజేపీ కార్యకర్తలు తరలివెళ్లుతున్న వాహనాన్ని బీజేపీ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్, తల్లోజు ఆచారి హాజరు కానున్నారని తెలిపారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలి

చెన్నారావుపేట, మే 15, ప్రభాతవార్త
మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పాతముగ్ధుంపురం గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య అన్నారు. వనప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో గ్రామంలోని అభయ అంజనేయస్వామి దేవాలయంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వన ప్రేమికుడు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. తమవంతు బాధ్యతగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మేకల సదానందం, ననుమాస శ్రీదేవి రమేష్‌గౌడ్, బిక్షపతి, కొయ్యడ భాస్కర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో నైపుణ్యాన్ని సంపాదించాలి

మరిపెడ, మే15, ప్రభాతవార్త

యువతి,యువకులు చదువుతోపాటు క్రీడల్లో నైపుణ్యాన్ని సాధించినప్పుడే జాతీయస్థాయిలో మంచి గుర్తింపు లభిస్తుందని జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మున్సిపాలిటీకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో సిఎం కప్ క్రీడలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకే క్రీడాప్రాంగాణాలను ప్రారంభించడం జరిగిందన్నారు. క్రీడలతో యువతీ,యువకులకు మంచి భవిష్యత్తు ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, చైర్‌పర్సన్ సిందూరకుమారి, కుడితి మహేందర్‌రెడ్డి, వెంకన్న, అచ్యుతరావు, సుదర్శన్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకటేశ్వర్లు, సుధాకర్, దన్‌సింగ్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన బీఆర్‌ఎస్ మండల నాయకులు

మంగపేటరూరల్, ప్రభాతవార్త :



ములుగు జిల్లా మంగపేట మండలం రాజుపేట గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ పార్టీ రాజుపేట గ్రామ ప్రధాన కార్యదర్శి అయిన నిమ్మగడ్డ ప్రవీణ్ మాతృమూర్తి విజయరాణి ఇటీవల మృతిచెందింది. ఈ తరుణంలో సోమవారం జరిగిన విజయరాణి దశదినకర్మలకు బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా, మండల నాయకులు హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబసభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జీవైవిధ్య డైరెక్టర్ కర్రీ శ్యాంబాబు, మండల నాయకులు మాలికంఠ శంకర్, చిట్టిమల్ల సమ్మయ్య, పబ్బోజు సత్యనారాయణ, చల్లగురుగుల తిరుపతి, రాజమల్ల సుకుమార్, కొమురం నర్సయ్య(టీచర్), రాజసాహెబ్, కర్రీ శ్రీను, మలాపురం గ్రామకమిటీ అధ్యక్షుడు తుక్కని శ్రీనివాస్, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి,, యూత్ నాయకులు బోడ శ్రీను, జానపట్ల విష్ణు, కత్తిగూడెం గ్రామం సోషల్ మీడియా ఇంచార్జ్ గంధం కిషోర్, కూకట్ల శ్రీను, జీ.వెంకన్న, ఎస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన సీఎంకప్ క్రీడా సంబురాలు

**-గ్రామీణ క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరచాలి**

**-సీఎం కప్ క్రీడల మండల చైర్మన్ సూడి శ్రీనివాసరెడ్డి**

గోవిందరావుపేట, ప్రభాతవార్త :



తెలంగాణ గ్రామీణ క్రీడాకారులు అద్భుతమైన ప్రతిభను కనబరచాలని సీఎం కప్ క్రీడల మండల చైర్మన్ ఎంపీపీ సూడి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ తెలంగాణ క్రీడా సంబురాలను ఎంపీపీ శ్రీనివాసరెడ్డి ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారులు వారిలో దాగి ఉన్న అద్భుతమైన ప్రతిభను వెలికి తీసేందుకు సీఎం కప్పు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. యువతీ, యువకులు తమ ప్రతిభను వెలిసి తీసేందుకు ఈ మండల స్థాయి క్రీడలు ఉపయోగించుకుని జిల్లా స్థాయిలో అటు నుండి రాష్ట్ర ఆస్థయిలో రాణించి కప్పు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఏ లోటు లేకుండా అధికారులు నిరంతరం చూసుకుంటారని, ఎలాంటి సమస్యలు లేకుండా మానసిక ఒత్తిడి లేకుండా ఉల్లాసంతో క్రీడల్లో రానించాలని సూచించారు. వ్యవసాయంతో పాటు క్రీడలు కూడా అవసరమేనని యువత గుర్తించాలని అన్నారు. మొదటి రోజు కబడ్డీ, వాలీబాల్ క్రీడలలో కబడ్డీ నుండి 11 టీంలు వాలీబాల్ నుండి 10 టీములు పాల్గొన్నట్లు వ్యాయామ ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ ఆర్డీవో నాగపద్మ, తహసిల్దార్ అల్లం రాజకుమార్, ఎస్సై సీహెచ్ కరుణాకర్‌రావు, ఎంఈవో గొంది దివాకర్, ఎంపీవో సాజిదాబేగం, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, పీఈటీలు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ మండలంలో సీఎం కప్ టోర్నీని ప్రారంభం

**-ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పిటిసి రుద్రమదేవి అశోక్**

వెంకటాపురం(రామప్ప) ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సీఎం కప్ ఆటల పోటీల కార్యక్రమాన్ని సోమవారం వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసిన జడ్పిటిసి రుద్రమదేవి అశోక్, స్థానిక సర్పంచ్ అయినా మెడబోయిన అశోక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఉన్న క్రీడాకారుల యొక్క క్రీడా సృజనాత్మకతను వెలికి తీసి వారిలో ఉన్న నైపుణ్యాన్ని మెరుగుపరిచే అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం కప్ అనే క్రీడా టోర్నీ రాష్ట్రంతా నిర్వహించడం జరుగుతుందని, దానిలో భాగంగానే మండలంలో ప్రారంభించడం సంతోషకరమని వారు పేర్కొన్నారు. ఈ ఆటల పోటీలు ఈ నెలలో 15, 16, 17 తేదీల వరకు జరుగుతాయని, వీటిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు జిల్లా స్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని, వేసవికాలం కనుక క్రీడల సమయంలో మంచినీరు, భోజనాలు, మౌలిక వసతులు తలెత్తకుండా చూడాలని స్థానిక అధికారులకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మెడబోయిన అశోక్, ఎంఆర్‌ఓ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్, ఎంపీటీసీ పోసాల అనిత వీరమల్లు, జంగిలి రవి శ్రీలత, ఏపీఓ సునీత, ఎంపీఓ మమత, వ్యాయమ ఉపాధ్యాయుల బృందం, మెడికల్ క్యాంపు సిబ్బంది, అన్ని గ్రామ పంచాయతీల క్రీడాకారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

వెంకటాపురం(రామప్ప) ప్రభాతవార్త:



వెంకటాపూర్ మండలం అండవిరంగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ రచయిత సంద బాబు తల్లి సంద సత్తెమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తస్లీమా సోమవారం వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆమె మరణం బాధాకరమని, మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి సందర్భంలోనే ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులను తస్లీమా ఓదార్చారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ అండ్ ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-అభయాంజనేయ స్వామి ఆలయంలో పూజలు**

చిట్యాల, మే 15, ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. ఈమేరకు మండలంలోని లక్ష్మీపురం తండాలో అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభయాంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆలయ నిర్మాణానికి రూ.20వేల నగదును విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, వైస్ ఎంపిపి నిమ్మగడ్డ రాంబాబు, సర్పంచ్ నెహ్రూ నాయక్, గ్రామ ప్రజా ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో త్రాగునీరు అందేవిధంగా చర్యలు చేపట్టాలి

**-యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్**

కాటారం, మే 15, ప్రభాతవార్త



ప్రతి గ్రామాల్లో త్రాగునీరు అందేవిధంగా చర్యలు చేపట్టాలని కాటారం యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ అన్నారు. కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం యంపిడిఓ ఆధ్వర్యంలో సమ్మె విరమించి విధులకు హాజరయిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి రోజు ఉదయం గ్రామాల్లో శానిటేషన్ నిర్వహించాలని, ప్రతి గ్రామంలో త్రాగునీరు సరఫరా అందేవిధంగా చూడాలన్నారు. ఉపాధి హామీ కూలీలతో అధిక సంఖ్యలో పనులు చేపిస్తూ దినసరి కూలీ వేతనం వచ్చేలా పనులు చేపించాలని తెలిపారు. ఎండలు మండుతున్న నేపథ్యంలో నర్సరీలో పెంచుతున్న మొక్కలకు, ప్లాంటేషన్ మొక్కలకు ఉదయం, సాయంత్రం రెండు పూటలు నీటిని పట్టాలని తెలిపారు. జాతీయ రహదారి మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి వరకు నాటిన యంఎల్‌పిపి మొక్కలకు వాచర్‌లతో ప్రతిరోజూ సాసరింగ్, కలుపు తీయుట, ట్రీగార్డ్‌లను సరి చేయుట, నీరు పట్టుట తదితర పనులు చేపించాలన్నారు. ప్రతి రోజు అన్ని పనులను పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈసమీక్ష సమావేశంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ ఆయుధపూజ

దామరచర్ల మే 15 ప్రభాతవార్త



మండలంలోని కల్లేపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన బంగారు మైసమ్మతల్లి జాతరలో చివరి ఘట్టమైన ఆయుధ పూజాకార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి జాతరలో ప్రత్యేకంగా వినియోగించిన ఆయుధాలకు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మళ్లీ జాతర వరకు యధాస్థానంలో నిక్షేపం చేశారు. ఈ కార్య క్రమంలో వంశపారంపర్య పూజారులు, ఆలయ చైర్మన్ ధీరావత్ భావ్యానాయక్, ఈవో గుజ్జుల కొండారెడ్డి, మాజీ చైర్మన్ పాచ్యానాయక్, మహంకాళి సైదులు, అప్పనపల్లి నాగయ్య, మహంకాళి లక్ష్మయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్‌మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని వివిధ గనులు, విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్ మెంట్ పథకం ద్వారా ప్రయోజనం పొందుతున్న వారు 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వడ్డీ రియంబర్స్మెంట్ కొరకు నిర్దేశించిన ప్రొఫార్మాతో 31.05.2023లోపు వడ్డీ వివరాలతో కూడిన దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. అట్టి దరఖాస్తులు పరిశీలన అనంతరం యాజమాన్యం తీసుకునే నిర్ణయం మేరకు అర్హత కలిగిన ఉద్యోగులకు వడ్డీ రియంబర్స్మెంట్ సంబంధిత ఉద్యోగి జీతం ద్వారా చెల్లిస్తారని తెలిపారు. కొత్తగా గృహ నిర్మాణ రుణ వడ్డీ రియంబర్స్మెంట్ పథకం ద్వారా రాయితీ పొందాలనుకునే ఉద్యోగులు తమ దరఖాస్తులను ప్రత్యేక ఫారంలతో గృహ రుణం సంబంధిత బ్యాంకు ద్వారా జారీ చేయబడిన సంవత్సరం లోపు దరఖాస్తులను సంబంధించిన గని, విభాగం కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

## రక్షణాధికారిపై దాడి అమానుషం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియా జేకే-5 ఓసీలో యాక్టింగ్ మేనేజర్ శివప్రసాద్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జీఎం ఎం.షాలేమురాజుకు వినతి పత్రం అందజేశారు. విధుల్లో ఉన్న అధికారిపై దాడి చేయడం అమానుషమని తెలిపారు. దాడిపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని జీఎంను కోరారు. కార్యక్రమంలో సింగరేణి బీసీ అసోసియేషన్ ఫౌండర్ వంజాల శ్రీనివాసరావు, ఏరియా అధ్యక్షుడు పి.పూర్ణచందర్, ఉపాధ్యక్షులు బండారు కోట సాంబయ్య, కార్యదర్శి ఎస్వీఎస్ఎన్ రాజు, రక్షణాధికారి శివప్రసాద్, ఏరియా డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, పర్సనల్ మేనేజర్, కేవైసీపర్సనల్ మేనేజర్ కృష్ణ, వర్క్‌షాప్ ఇంజనీర్ పవన్‌లు పాల్గొన్నారు.

## మండల స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

టేకులపల్లి, ప్రభాతవార్త:



టేకులపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణంలో సీఎం కప్ మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ భూక్యా రాధ సోమవారం ప్రారంభించారు. ఎంపీపీ భూక్యా రాధ మాట్లాడారు. గ్రామీణ క్రీడాకారుల ఉన్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని, మనిషి జీవితంలో విద్య ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమని సరైన సహకారం శిక్షణ అందిస్తే గ్రామీణ క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణిస్తారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల అభివృద్ధి కోసం రాష్ట్రవ్యాప్తంగా సీఎం కప్ పోటీలు నిర్వహిస్తూ ప్రతి గ్రామం నుండి ప్రతిభ కలిగిన క్రీడాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయి



మహబూబాబాద్, మే15, ప్రభాతవార్త

క్రీడలు మానసికోల్లాసానికి ఎంతగానో దోహదపడుతాయని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడలను ప్రారంభించాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. క్రీడలు చిన్నతనం నుండే అలవర్చుకుంటే ఉన్నతశిఖరాలను అధిరోహించవచ్చన్నారు. క్రీడల వల్ల శరీరకంగా దృఢంగా తయారవుతారన్నారు. ఈవేసవి క్రీడల్లో క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్‌ఛైర్మన్ ఎండి ఫరీద్, ఎంపిపి మౌనిక, జెడ్పిటిసి ప్రియాంక, యాళ్ల మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు కాలనీల్లో ఏర్పాటుచేయాలి



మహబూబాబాద్ న్యూసెంటర్, మే15, ప్రభాతవార్త

మిషన్‌భగీరథ పైప్‌లైన్‌లు కాలనీల్లో ఏర్పాటు చేసి నీటిసౌకర్యం కల్పించాలని సిపిఐ(ఎం.ఎల్) రాష్ట్ర నాయకులు మండల వెంకన్న అన్నారు. సోమవారం కోర్టుసెంటర్ నుండి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి మున్సిపల్ సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాలనీవాసులకు ఇంటినెంబర్లు ఇవ్వాలని, కరెంట్‌లైన్లు వేసి కాలనీల్లో మౌళికసదుపాయాలు కల్పించాలని అన్నారు. రాష్ట్రప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నీరందిస్తామని ప్రకటించినా మున్సిపాలిటీలో మాత్రం అధికారపార్టీ నాయకుల కాలనీల్లోనే పైప్‌లైన్‌లు వేసి మిగతా కాలనీలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాలనీల్లో సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోమ్మనబోయిన అనసూర్య, హలావత్ లింగన్న, లక్ష్మయ్య, సామ పాపయ్య, పర్వత కోటేష్, ఎండి జబ్బార్, ఐలయ్య, కృష్ణ, యాకయ్య, కవిత, దేవేందర్, చంద్రమౌళి, రజిత, అనిత, ఉపేందర్, ఉమ, లక్ష్మి, నాగరాజు, యాకాంబ్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములను కబ్జాదారులకు దారాదత్తం చేస్తున్న ఇరిగేషన్ డిఈ

మహబూబాబాద్, మే15, ప్రభాతవార్త

జిల్లా డిఈ ప్రభుత్వ భూములను లంచాలు తీసుకొని భూకబ్జాదారులకు దారాదత్తం చేస్తున్నాడని సినియర్ పత్రిక విలేఖరి యం.నాగేశ్వర్‌రావు ఆరోపించాడు. సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు పిర్యాదు చేశాడు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, చెరువులకు ఎఫ్.టి.ఎల్ ఉంటాయని అట్టి భూములకు ఎన్ఒసిలు ఉంటాయని డిఈ ఒక్కొక్క ఎన్ఒసికి రూ.5నుండి 10లక్షల వరకు తీసుకొని వారిపేరు మీదకు ఎన్ఒసిని మారుస్తున్నాడన్నారు. వెంటనే స్పందించి డిఈపై విజిలెన్స్‌తో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. గత మూడు సంవత్సరాల నుండి ఇదే దందా కొనసాగిస్తూ మండలంలోని చెరువులు, భూములను మాయం చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని బంధంకుంట, నిజాంచెరువు, కృష్ణకుంట, గుండ్ల కుంట, రిజిస్ట్రార్ సమీప భూములు, సబ్‌జైలు సమీప భూములు, జనాల చెరువు తదితర భూములకు ఎన్ఒసిలు ఇచ్చారన్నారు. అక్రమంగా ఇచ్చిన ఎన్ఒసిలను రద్దుచేసి ప్రభుత్వ భూములను తిరిగి స్వాదీనం చేసుకోవాలని కోరారు.

## తరగతి గదుల నిర్మాణం ప్రారంభం

భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 15:

ముల్కనూర్ ప్రభుత్వ పాఠశాలలో తరగతి గదుల నిర్మాణానికి సోమవారం ఎంపిపి జక్కుల అనిత రమేష్, జడ్పిటిసి వంగ రవిలు శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఆధునీకరణ చేసి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం కోసం సకల సౌకర్యాలు కెసిఆర్ కృషి చేస్తున్నారని గుర్తు చేశారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే తరలించాలి

మహబూబాబాద్, మే15, ప్రభాతవార్త



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని, మొక్కజోన్న పంటలను వెంటనే రవాణా చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వాతావరణ పరిస్థితులు అనుకులంగా ఉన్నా లేకపోయినా వెంటనే రవాణ చేపట్టి తరలించాలని అన్నారు. టార్పాలిన్‌లు ఉన్నా తాత్కాలికంగా ధాన్యం తడువకుండా వినియోగించడానికి మాత్రమేనని ప్రతిరోజు కనీసం 3వేల మెట్రిక్ టన్నుల ధాన్యం తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం రవాణకు సిద్దంగా ఉంచుకోవాలని, మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని ముందుగా కొనుగోలు చేసి అధికారులు ఆన్‌లైన్‌లో ఎంట్రీ త్వరగా చేయించి సాయంత్రం 4గంటల లోపు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి ట్రక్‌షీట్ కటిచేసే వరకు పర్యవేక్షించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతులు ధాన్యాన్ని కుప్పలుగా ఉంచకుండా ఆరబెట్టుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు సన్యాసయ్య, ఛత్రునాయక్, నర్సింగ్‌రావు, సివిల్‌సప్లై మేనేజర్ కృష్ణవేణి, ఆర్డివో రమేష్‌రాథోడ్, సమ్మయ్య, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలు పరిష్కరిస్తాం

### -ప్రజావాణిలో ఎస్పి శరత్‌చంద్రపవార్

మహబూబాబాద్, మే15, ప్రభాతవార్త



శాంతిభద్రతలో పరిరక్షణలో భాగంగా ప్రజావాణి సమస్యలను కచ్చితంగా పరిష్కరిస్తామని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాల యంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి పిర్యాదులను స్వీకరించాడు పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్‌అధికారులను ఆదేశించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారిపట్ల, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. బాధితులకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు.

## మున్సిపాలిటీ స్థలాలను పరిరక్షించాలి

మహబూబాబాద్, మే15, ప్రభాతవార్త



మున్సిపాలిటీ స్థలాలను గుర్తించి రక్షణ కల్పించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జిల్లా ఏర్పడిన నాటి నుండి జిల్లా అభివృద్దిలో భాగంగా పట్టణ ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. మున్సిపాలిటీని సుందరంగా తీర్చిదిద్దడానికి చేపట్టాల్సిన పనులపై దృష్టిపెట్టాలన్నారు. ముందుగా మున్సిపల్ స్థలాలను గుర్తించి హద్దులు ఏర్పాటు చేస్తూ సర్వేనెంబర్‌లతో సహ మ్యాప్‌లను రూపొందించాలన్నారు. కొండపల్లి గోపాల్‌రావునగర్‌లోని బరియల్ గ్రౌండ్‌కు ప్రహరి ఏర్పాటు చేయాలన్నారు. అంగడి, జంతుపరిరక్షణకేంద్రం, గోశాల ఒకేచోట ఏర్పాటుచేయాలన్నారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్, ఒసిక్లబ్ లీజ్ వివరాలపై సమీక్షిస్తూ కోర్టు కేసులుంటే పరిష్కరించుకోవాలన్నారు. మున్సిపాలిటీ ముఖద్వారాలను సుస్వాగతం ఆర్చిలతో అందంగా తీర్చిదిద్దాలని, అనంతారంరోడ్‌లో హరితహారం, సలార్‌తండ రోడ్డువద్ద డిప్సి, ట్రాఫిక్ పోలీస్ కార్యాలయాల స్థలాలకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డివో కొమురయ్య, మున్సిపల్ కమీషనర్ ప్రసన్నరాణి, తహశీల్దారు ఇమ్మానియేల్, పున్నం చందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులను వెలితీసేందుకే సిఎం కప్ క్రీడలు : ఎంపిపి




నెల్లికుదురు, మే 15, ప్రభాతవార్త

మారుమూలన ఉన్న ప్రతిభ కలిగిన క్రీడాకారులకు వెలితీసేందుకే మండల స్థాయిలో సిఎం కప్ క్రీడా పోటీలను తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి సిఎం కప్ క్రీడా పోటీలను మండల ప్రత్యేక అధికారి సూర్యనారాయణతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎంపిడిఓ శేషాద్రీ అధ్యక్షతన నిర్వహించిన క్రీడా పోటీల ప్రారంభ సమావేశంలో ఆమే మాట్లాడుతూ..... మండల స్థాయిలో ఈ పోటీలను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, నిర్వహించే క్రీడలు సిఎం కప్‌లో 5 రకాలు ఉంటాయని, అందులో (1) అథ్లేటిక్సు ( మెన్/ఉమెన్) (2) పుట్‌బాల్ మెన్ మాత్రమే (3) కబడ్డీ ( మెన్/ఉమెన్) (4) వాలిబాల్ ( మెన్/ఉమెన్) (5) ఖోఖో ( మెన్/ఉమెన్) పోటీలను నిర్వహిస్తున్నారన్నారు. యువత ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల స్థాయి క్రీడల్లో ప్రతిభ కనపర్చిన క్రీడాకారులకు షీల్డు, ప్రపంశా పత్రంతోపాటు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ గుగులోతు రాము, స్థానిక సర్పంచ్ బీరవెళ్ళి యాదగిరిరెడ్డి, ఏఎస్ఐ యాకయ్య, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, పిఈటిలు హిమాం, బిక్షపతి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే

ఇనుగుర్తి, మే 15, ప్రభాతవార్త



కర్ణాటకలో ప్రజలు మెచ్చిన ప్రభుత్వం కాంగ్రేస్ ప్రభుత్వం వలనే, రాబోవు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రజాకారుల లాంటి ప్రభుత్వం పోయి, కాంగ్రేస్ ఇందిరమ్మ రాజ్యం రావడం ఖాయమని మండలంలోని చిన్ననాగారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ పార్టీ నాయకులు బైరు శ్రీనివాస్ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ...తెలంగాణ ప్రజలు కేసిఆర్ పాలనలో విసుకు చెందారన్నారు. ఈ క్రమంలో కాంగ్రేస్ గాలికి బిఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగు కావడం తప్పదన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రేస్ పార్టీ విజయం సాధించి రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యే రోజులు వస్తున్నాయన్నారు. కాంగ్రేస్‌తోనే ప్రజలకు సుఫరిపాలన అందనుందన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

దంతాలపల్లి, మే15, ప్రభాతవార్త



గత మూడు సంవత్సరాల నుండి గ్రామపంచాయతీల పరిధిలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు పనులు చేసినప్పటికీ ప్రభుత్వం నేటికి బిల్లులు చెల్లించకపోవడంతో సర్పంచ్‌లు తీవ్ర ఆందోళనలకు గురవుతున్నారని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కొమ్మినేని రవీందర్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ అభివృద్ధికి సర్పంచ్‌లు పనులు చేస్తున్నప్పటికీ అధికారపార్టీలో ఉన్న తమకే బిల్లులు రాకపోవడం శోచనీయం అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్‌శాఖ నుండి సంబందిత ప్రజాప్రతినిధులు పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు వెంకటనారాయణ, సుష్మరవీందర్, సంధ్యవెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు సిఎం కప్‌ను కైవసం చేసుకోవాలి

దంతాలపల్లి, మే15, ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ నెల 15నుండి 17వరకు నిర్వహిస్తున్న క్రీడల్లో క్రీడాకారులు మండల నుండి రాష్ట్రస్థాయి వరకు సిఎం కప్ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై జగదీష్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం క్రీడాకారుల కోసం వేసవి క్రీడలను ప్రారంభించిందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ తదితర క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలాద్రి ఉమ, రైతుసమన్వయ కమిటి అధ్యక్షుడు మల్లారెడ్డి, నాగమ్మ, విజయలక్ష్మి, పాషా, యాకయ్య, హెడ్మాస్టార్, పీఈటిలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో స్టైల్ జిమ్ క్రీడాకారునికి బంగారు పథకం

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

మార్చి నెల 26వ తేదీన హైదరాబాద్‌లో జరిగిన పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్‌కు చెందిన గాలి రామ్మోహన్‌రావు అనే క్రీడాకారుడు బంగారు పథకాన్ని సాధించి ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో పాల్గొని బెంచ్ ప్రెస్ 70 కేజీలు, సాట్స్ 70 కేజీలు, డెడ్ లిఫ్ట్ 90 కేజీలు మొత్తం 230 కేజీల బరువెత్తి బంగారు పతకాన్ని సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుడు మాట్లాడుతూ.. భద్రాచలం సిటీ స్టైల్ జీమ్ కోచ్ జీవి రామిరెడ్డి ఇచ్చిన కటోర శిక్షణ వల్లనే తాను ఈ విజయం సాధించినట్లు గాలి రామ్మోహన్‌రావు తెలిపారు. అనంతరం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి మాట్లాడుతూ.. గాలి రామ్మోహన్‌రావు గతంలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా ఎన్నో బంగారు పథకాలను సాధించినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారున్ని రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వి.మల్లేష్, ఉపాధ్యక్షుడు లాయర్ తిరుమలరావు, జిల్లా బాడీ బిల్డింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.వసంతరావు, ట్రెజరర్ భోగాల వీరారెడ్డి, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, రాజకీయ నాయకులు, సిటీ స్టైల్ జిమ్ విద్యార్థులు తదితరులు అభినందించారు.

## వివిధ సమస్యలపై ఐటిడిఏ వినతిపత్రం సమర్పించిన చర్ల గ్రామస్తులు

చర్ల ప్రభాతవార్త:

చర్ల మండలంలోని సీ కత్తిగూడెం గ్రామంలో నెలకొన్న అంగన్వాడీ బిల్డింగ్, త్రాగునీరు, రోడ్లు తదితర గ్రామ సమస్యలపై గ్రామస్తులతో కలిసి బిజెపి నాయకులు ఐటీడీఏ భద్రాచలం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఐటీడీఏ అధికారులను కలిసిన వారిలో భద్రాచలం మాజీ ఎమ్మెల్యే, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుంజ సత్యవతి, భద్రాచలం అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ బిట్రుగంట క్రాంతికుమార్, వార్డు మెంబర్ పాయం లక్ష్మి, మహేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ ఓవర్‌లో కొత్తపల్లి టీం విజయం

దుమ్ముగూడెం, ప్రభాత వార్త :

మండల పరిధిలోని దబ్బనూతుల గ్రామంలో దబ్బనూతుల యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీల్లో సోమవారం కొత్తపల్లి వర్సెస్ అంజిపాక టీంలు తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన కొత్తపల్లి టీమ్ 8 ఓవర్‌లకు 57 పరుగులు చేయగా 58 పరుగుల విజయలక్ష్యంతో దిగిన అంజిపాక టీం, 8 ఓవర్‌లకు 57 పరుగులు చేసి మ్యాచ్‌ను డ్రాగా చేసింది. అనంతరం ఎంపైర్‌లు సూపర్ ఓవర్‌ను ఆడించగా ఆంజిపాక టీం మీద కొత్తపల్లి టీం విజయం సాధించింది. సూపర్ ఓవర్‌లో అద్భుతమైన బాలింగ్ చేసి రెండు వికెట్లు తీసిన కొత్తపల్లి టీం ఆటగాడు వెంకటేష్‌కు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును ఎంపీటీసీ ధర్మరాజు, దుమ్ముగూడెం సొసైటీ డైరెక్టర్ పాయం చలపతి చేతులమీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వహకులు తోట రమేష్, పలువురు దబ్బనూతుల యువకులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## ఆయిల్‌ఫాం సాగుపై రైతులకు అవగాహణ

నర్సింహులపేట, మే 15, ప్రభాతవార్త



ఆయిల్‌ఫాం సాగుపై మండల కేంద్రంలోని రైతు వేధిక భవనంలో ఉద్యానవన శాఖ, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్టికల్చర్ అధికారి రాకేష్ మాట్లాడుతూ....రైతులకు ఆయిల్‌ఫాం సాగుకు సబ్సిడి సౌకర్యం అందించడం జరుగుతుందన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ రామకృష్ణ, కరిష్మా, మౌనిక, ప్రభాకర్‌రెడ్డి, నవీన్, అయిల్‌ఫాం అధికారి అనీల్, రైతులు పాల్గొన్నారు.

## వాడవాడలో పెద్దమ్మ తల్లి ఊరేగింపు

నర్సింహులపేట, మే 15, ప్రభాతవార్త



మండల కేంద్రంలో సోమవారం ముదిరాజుల ఆరాద్యదైవం పెద్దమ్మతల్లిని ముదిరాజులు వాడవాడలో డిజే ద్వనుల మద్య ఊరేగింపు చేశారు. కాగ మహిళలు మంగళ హారతులు, కొబ్బరికాయలు కొడ్తూ ఘన స్వాగతం ఫలికారు. అనతంరం శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ సమీపంలోని దేవుని కుంటలో నిర్మించిన మత్స్య పారిశ్రామిక సొసైటీ అధ్యక్షులు మంద వెంకన్న ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లిని దేవాలయంలో ప్రతిష్టించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రధాన కార్యదర్శి కృష్ణ, ముదిరాజ్ సంఘం నాయకులు ఉప్పలయ్య, సోమయ్య, సత్యం, వివిద మత్స్య శాఖ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

తొర్రూరు రూరల్, మే15, ప్రభాతవార్త

క్రీడాకారులు క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని ఎంపిపి తూర్పాటి చిన్నఅంజయ్య, చైర్మన్ రామచంద్రయ్యలు అన్నారు. సోమవారం డివిజన్‌కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో సిఎం కప్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత యువతను రాష్ట్రప్రభుత్వం ప్రోత్సహిస్తుందని క్రీడాకారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రతి గ్రామంలో క్రీడామైదానాలను ఏర్పాటు చేయడమైందన్నారు. క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు రాజేంద్రప్రసాద్, కమీషనర్ కుమార్, వైస్‌ఎంపిపి శ్యాంసుందర్‌రెడ్డి, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డి, తీగల కృష్ణారెడ్డి, గౌస్, అంకుస్, శ్రీనివాసరావు, శంకర్, గజానంద్, ఎఈ రంజిత్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## బ్రేజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలి

**గంగారం, మే 15, ప్రభాతవార్త**

మహిళా రెజ్లర్లను వేధింపులకు గురి చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి యుపి పార్లమెంట్ సభ్యుడు, భారత క్రీడా సమాఖ్య అధ్యక్షుడు బ్రేజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలని సిపిఐఎంఎల్ ప్రజా పంథా సంయుక్త మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ డిమాండ్ చేసారు. గంగారంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ క్రీడా ప్రతిభతో అంతర్జాతీయంగా భారత దేశ కీర్తి పతాకాన్ని ఎగురవేస్తున్న క్రీడాకారిణిలు తాము వేధింపులకు, అవమానాలకు గురువుతున్నామని దేశ రాజధాని ఢిల్లీలో రోడ్లెక్కి ఆందోళన చేస్తుంటే మోడీ సర్కార్ దొంగ నిద్ర నటిస్తున్నదని ఆరోపించారు. పతకాలు సాధించిన క్రీడాకారిణుల ఇళ్లకు వెళ్లి అభినందించిన మోడీ, అమిత్‌షా ద్వయం బేటీ బచావో-బేటీ పడావో అని ఇచ్చిన నినాదం భూటకమని నేడు అంధమవుతున్నదన్నారు. మత సాం ప్రదాయాలు, లౌకిక విలువలపై దాడులు చేయడం తప్ప దేశ ప్రజల సమస్యలను గాలికి వదిలేసారని ఆరోపించారు. ప్రభు త్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ గుజరాత్ వ్యాపారుల లబ్ది కొరకు పాటుపడుతున్నార న్నారు. బ్రేజ్ భూషణ్ విషయంలో సు ప్రీం కోర్టు మొట్టికాయలు వేసినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. యుపిలో చట్ట వ్యతిరేకులను బుల్డోజింగ్ చేస్తున్న సిఎం యోగి ఆదిత్యనాథ్‌దాస్‌కు మహిళా క్రీడాకారుల పట్ల అనుచితంగా వ్యవహరించిన బ్రేజ్‌భూషణ్ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు ఈ విషయంలో ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదన్నారు. ఈ సమావేశంలో ప్రజాపంథా సంయుక్త మండలాల నాయకులు ఈక భిక్షం, నాగేశ్వర్‌రావు, బుచ్చిరాములు, నాగేశ్వర్, వీరస్వామి పాల్గొన్నారు.



## భౌతిక దాడులకు పాల్పడడం తగదు



**కేసముద్రం, మే 15, ప్రభాతవార్త**

కేసముద్రం స్టేషన్ మేజర్ పంచాయతి వార్డు సభ్యుడు రాజశేఖర్‌పై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మున్నూరుకాపు సంక్షేమసంఘం మండలశాఖ ప్రతినిధులు డిమాండ్ చేసారు. ఈమేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసారు. ఒక వ్యక్తిపై మూకుమ్మడిగా చట్టాన్ని చేతిలోకి తీసుకొని దాడులకు పాల్పడడం సరైంది కాదన్నారు. ఏదైనా సమస్య ఉంటే పోలీసు, న్యాయ వ్యవస్థ ద్వారా పరిష్కరించుకోవాలి తప్ప భౌతికదాడులకు పాల్పడడం తగదని, దీనిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని సంక్షేమసంఘం నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు చందా గోపి, కమటం స్వామి, కోషాధికారి సింగంశెట్టి ఏకాంతం, బాధ్యులు ఆకుల సుధాకర్, తోట వెంకటేశ్వర్లు, తోట నాగయ్య, కమటం శ్రీధర్, కమటం పెద్ద స్వామి, పిన్ని రాము పాల్గొన్నారు.

ఆసుపత్రికి తరలింపు...

దాడికి గురైన వార్డు సభ్యుడు గుంజపడుగు రాజశేఖర్‌ను చికిత్సకై ఆసుప త్రికి తరలించినట్లు కేసముద్రం ఎస్ఐ తిరుపతి తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో చోటు చేసుకున్న వివాదం నేపథ్యంలో జరిగిన దాడిలో రాజశేఖర్ గాయపడ్డాడని, అతని ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన బాదావత్ గణేష్, హేమ్లు, కిషోర్, రాజు, పూలమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## విఓఎల సమ్మెకు బెల్లయ్యనాయక్ సంఘీభావం



**గూడూరు, మే 15, ప్రభాతవార్త**

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఐకెపి విఓఎలు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా గూడూరులో కొనసాగుతున్న విఓఎల సమ్మె శిబిరాన్ని ఎఐసిసి ఆదివాసీ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ సోమవారం సందర్శించి తన సంఘీభావం ప్రకటించారు. శిబిరంలో బైఠాయించి విఓఎలతో మాట్లాడి వారి డిమాండ్ల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విఓఎల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. విఓఎల పోరాటాలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుందని అన్నారు. విఓఎల నిరవధిక సమ్మె సోమవారం నాటికి 29వ రోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ గూడూరు బ్లాక్, మండల అధ్యక్షులు నూనావత్ రమేష్‌నాయక్, కత్తి స్వామి, బుడిగె సతీష్‌గౌడ్, యాకుబ్‌పాషాలతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఏటూర్‌నాగారం, మే 15, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన జాడి శ్రీను ఇటీవలే గుండెపోటుతో మృతి చెందడంతో వారి కుటుంబానికి స్థానిక టీఆర్ఎస్ పార్టీ నాయకులు పరామర్శించి రూ. 6500 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యమ్రంలో సర్పంచ్ ఈసం రాంమ్మూర్తి, ఎంపిటీసీలు గుమ్మడి స్వప్న చంద్రబాబు, అల్లి సుమలత శ్రీనివాస్, వైఎస్ ఎంపిపి తుమ్మ సంజీవరెడ్డి, ఎంపిపి అంతంటి విజయ నాగరాజు, జాడి భోజారావు, వావిలాల ముత్తయ్య, నర్సింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**గోవిందరావుపేట ప్రభాతవార్త :**



గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన భరత్ అనే వ్యక్తి ఇటీవల మరణించగా సోమవారం ములుగు జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవిందనాయక్ లక్ష్మీపురం గ్రామంలోని భరత్ కుటుంబసభ్యులను పరామర్శించి రూ.2వేల ఆర్థిక సహాయాన్ని చేశారు. భరత్ కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అదేవిధంగా భరత్ కుటుంబసభ్యులకు మండల, గ్రామ పార్టీ శాఖ తరుపున క్వింటా బియ్యం ఇస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సాయికుమార్, ప్రధాన కార్యదర్శి నరసింహానాయక్, సర్పంచ్ వాగ, ఉపసర్పంచ్ వెంకటేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు జడల కొమురయ్య, ఉప అధ్యక్షులు సల్లూరి రామకృష్ణ, కల్తి నారాయణ, బోదబోయిన ముత్తయ్య, రమేష్, ఊకే రామారావు, గందార్ల సమ్మక్క, రామకృష్ణ, మోహన్, సతీష్, దుర్గం సత్యం, జాడి సత్యం, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాష్ట్రస్థాయి గుర్తింపు తేవాలి

**గూడూరు, మే 15, ప్రభాతవార్త**



గూడూరు మండలానికి క్రీడల్లో రాష్ట్ర స్థాయి గుర్తింపు తేవడానికి క్రీడాకారులు ప్రయత్నం చేయాలని, ఇందుకు సిఎం కప్ క్రీడోత్సవాలను వేదికగా చేసుకొని కృషి చేయాలని ఎంపిపి బానోతు సుజాతమోతీలాల్ కోరారు. మూడు రోజుల పాటు జరగనున్న సిఎం కప్-2023 మండలస్థాయి క్రీడోత్సవాలను సోమవారం ఎంపిపి స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈమేరకు స్థానిక జెడ్పీ బాలుర హైస్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ క్రీడోత్సవాల్లో భాగంగా కోకో, వాలీబాల్, కబడ్డీ క్రీడల్లో మండలం నుండి ఎంపికైన క్రీడాకారులు జిల్లా స్థాయిలో కూడా తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని, రాష్ట్రస్థాయి పోటీల్లో విజయకేతనం ఎగురవేసి నగదు ప్రోత్సాహకంతో పాటు కప్ సాధించుకురావాలని కోరారు. పిడిలు, పిఇటిలు క్రీడాకారులకు అవసరమైన మెళుకువలను అందించాలని కోరారు. ఈ సందర్భంగా క్రీడోత్సవాల ప్రారంభోత్సవ సూచకంగా అధికారులు, ప్రజాప్రతినిధులు వాలీబాల్ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, ఎంపిటిసి సభ్యులు కత్తి స్వామి, నూకల రాధిక, ఎంపిడిఓ రోజారాణి, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఎంపిఓ చంద్రమోహన్, మండలానికి చెందిన పిడి రమేష్ ఆధ్వర్యంలో పలువురు పిడిలు, పిఇటిలు పాల్గొన్నారు.

## మార్కెట్‌లో వాటర్‌ప్లాంటు ప్రారంభం



**కేసముద్రం, మే 15, ప్రభాతవార్త**

కేసముద్రం వ్యవసాయమార్కెట్ యార్డు ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను మార్కెట్ కమిటి చైర్మన్ నీలం సుహాసినిదుర్గేష్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్‌కు తమ ఉత్పత్తులను విక్రయించేందుకు దూర ప్రాంతాల నుండి వచ్చే రైతుల సౌకర్యాన్ని ధృష్టిలో ఉంచుకొని ఈ ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ జాటోత్‌హరీష్, పేదగాని నాగమణిరాము, కూన భద్రా ద్రి, మార్కెట్ అధికారి రాజా, మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## విశం సేవించిన యువతి మృతి

**గూడూరు, మే 15, ప్రభాతవార్త**

మండలంలోని పొనుగోడు గ్రామంలో ఎలుకల మందు సేవించిన యువతి సింధు సోమవారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. పొనుగోడులోని తన ఇంటి వద్ద ఈనెల 9న ఎలుకల మందు సేవించిన సింధును చికిత్సకై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రికి తరలించారని, చికిత్స మధ్యలోనే వారం రోజుల తర్వాత సోమవారం ఆమెను ఇంటికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందిందని గ్రామస్తులు తెలిపారు. కాగా సింధు మృతిపై వారి కుటుంబ సభ్యుల నుండి సోమవారం రాత్రి వరకు తమకెలాంటి ఫిర్యాదు అందలేదని, ఫిర్యాదు అందితే విచారణ జరుపుతామని ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. కాగా ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సులో పరీక్ష రాసి ఒక సబ్జెక్ట్‌లో ఫెయిల్ అయిన నేపథ్యంలోనే సింధు ఎలుకలమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు.

# గ్రీవెన్స్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉండొద్దు



## జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య

**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్‌లో ఉండరాదని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమాన్ని అడిషనల్ కలెక్టర్ లు ఇలా త్రిపాఠి, వై.వి గణేష్‌లతో కలిసి నిర్వహించారు. ప్రజావాణిలో భూమి సమస్యలపై 7, పెన్షన్‌ల మంజూరుకు 2, ఇతర సమస్యలపై 6, మొత్తం 15 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వెంకటాపురం, కన్నాయిగూడెం మండలాల్లో రోడ్డు నిర్మాణం పనులు త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు కో ఆర్డినేటర్ ప్రత్యేక దృష్టి సారించి పదవ తరగతి పూర్తయిన విద్యార్థుల సంఖ్య సేకరించి వివరించాలని ఆదేశించారు. ఇటీవల ఇంటర్మీడియట్, పదవ తరగతి ఫలితాలో ఉత్తీర్ణత సాధించినందుకు ఇంటర్మీడియట్ కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లను, విద్యాశాఖ అధికారి జి. పాణిని ఆయన అభినందించారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై సంబంధిత శాఖ అధికారులతో ఆయన సమీక్షించారు. వెంకటాపూరం మండలం ఎదిర రోడ్డు పనులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే వైద్య ఆరోగ్య క్యాంపులను నిర్వహించాలని సూచించారు. ప్రత్యేకంగా క్యాన్సర్ వైద్య పరీక్షలు ఈ నెల 18 న వెంకటాపురం, ఏటూరునాగారం లో ప్రతిమ ఆసుపత్రి వారిచే నిరవ్హించనున్నట్లు ఆయన తెలిపారు. వివిధ శాఖల్లో పనులు పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్ జనరేషన్ ప్రోగ్రాం పథకం కింద రామప్ప చుట్టుపక్కల గ్రామాల యువతకు అవగాహన సమావేశాలు ఏర్పాటు చేయాలని పరిశ్రమల శాఖ అధికారిని ఆదేశించారు. ఆయా మండలాల్లో మంజూరైన అభివృద్ధి పనులు పెండింగ్‌లో లేకుండా తగు చర్యలు తీసుకొనుటకు మండల ప్రత్యేక అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. ప్రధానమంత్రి ఎంప్లాయ్ జనరేషన్ ప్రోగ్రాం పథకం కింద ప్రత్యేక చొరవతో మల్లూరు, బుస్సాపూర్, మేడారం, నార్లాపూర్ గ్రామాలలో యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలన్నారు. రామప్పలో మంజూరైన పనులు వాటి వివరాలు తెలపాలని, పాలంపేట గ్రామంలో అంగన్‌వాడీ సెంటర్, గ్రామపంచాయతీ బిల్డింగ్ ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. జిల్లా సంక్షేమ ఉద్యోగుల డైలీ రిపోర్టు హాజరు తప్పనిసరి నమోదు చేసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు సక్రమంగా ఉండాలని, అందుకు మండల ప్రత్యేక అధికారులు మండలంలో రైతులు పండించిన చివరి గింజ వరకు కొనుగోలు చేసేల చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయా శాఖల జిల్లా అధికారుల పనితీరును, మండల ప్రత్యేక అధికారుల పనితీరును కలెక్టర్ అభినందించారు. అభివృద్ధి కార్యకలాపాలు సజావుగా సాగేలా ప్రణాళికలు రూపొందించుకొని గ్రామాల అభివృద్ధి చేయాలని సూచించారు. నీటిపారుదల శాఖకు సంబంధించిన నీళ్ల ట్యాంకులు ఏవైనా మరమ్మతులు ఉన్నట్లయితే వాటి వివరాలు తెలుపాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. అంగన్‌వాడీ ఉద్యోగుల ఖాళీలను భర్తీ చేయాలని అన్నారు. ప్రతి హోటల్లో ఆహార తనిఖీ, మేడారం, ఏటూరునాగారం, వాజేడు మండలాల్లో తప్పకుండా చేయాలని వారు చిప్స్ ప్యాకెట్స్ కిరాణం షాపుల్లో ఉన్న వస్తువులు ఎక్స్‌పైరీ డేట్లు చూడాలన్నారు. ప్రత్యేక అధికారులు వీటిపై దృష్టి సారించాలన్నారు. టెక్నికల్ టీం తో కలిసి ఈ.ఈ ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చిట్టెం పనులు పూర్తిచేయాలని తెలిపారు. ఏజెన్సీ గ్రామాల్లో గుడుంబా అరికట్టేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. గుడుంబా తయారీదారులపై బైండోవర్ కేసులు, పీడీ యాక్ట్ కేసు నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా సిఎం కప్ సంబంధించిన టీ షర్టులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ ప్రజావాని కార్యక్రమంలో డిఆర్‌ఓ కూతాటి రమాదేవి, జెడ్పీ సీఈఓ ప్రసూన రాణి, డిపిఓ వెంకయ్య, ఆర్ అండ్ బి ఈఈ వెంకటేశ్, పీఆర్ ఈఈ జగదీష్, ఇరిగేషన్ అధికారులు, సిపిఓ ప్రకాశ్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజ్ కుమార్, డివైఎస్‌ఓ వెంకటరమణ చారి, డివిహెచ్‌ఓ విజయ భాస్కర్, డిసిఓ సర్దార్ సింగ్, రవాణాశాఖ అధికారి శ్రీనివాస్, డిడబ్ల్యూఓ ప్రేమలత, డిసిఎస్‌ఓ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీనివాస్, పరిశ్రమల అధికారి శ్రీనివాస్, డి.ఎం రాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలి



**భూపాలపల్లి, మే15, ప్రభాతవార్త**

ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలను ప్రాధాన్యత ఇచ్చి సత్వరమే పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం ఇల్లందు క్లబ్ హౌజ్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 30 ధరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సైతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో డిపిఓ ఆశాలత, సీపీఓ సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ

## హాజరైన ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క



**ములుగు, మే 15, ప్రభాతవార్త :**

ములుగు మండలంలోని జంగాలపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని రాంనగర్ గ్రామంలో అభయాంజనేయ స్వామి విగ్రహావిష్కరణ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ముఖ్య అతిథిగా హాజరై గుడికి విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ ఆకుతోట చంద్ర మౌళి, ఎన్ఎస్‌యుఐ ములుగు జిల్లా అధ్యక్షులు మామిడి శెట్టి కోటి తదితరులు పాల్గొన్నారు.

# ఈ వర్షాకాలం కష్టమే...!

## మొదలు పెట్టని కంటాత్మకూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణ పనులు

**నడికూడ,ప్రభాతవార్త:**

హన్మకొండ జిల్లా నడికూడ మడలంలోని కంటాత్మకూర్ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు నిదులు సమకూర్చి నిర్మాణ పనులకు శంకుస్తాపన కూడా చేసినప్పటికీ పనులు ఇంకా మొదలు కాలేదు.ప్రతీ వర్షాకాలం ప్రయాణీకులు ఇబ్బందులు పడుతుండగా ఈ బ్రిడ్జి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజల కల నెరవేరుతుందనుకుంటే ఇప్పటికీ పనులు మొదలు పెట్టకపోయే సరికి ప్రజలు వాపోతున్నారు. ఈ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణంకు గత మార్చి నెలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి 7 కోట్లతో బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్తాపన చేయడం జరిగింది. కాని పనుల్లో జాప్యం జరుగుతుందడడంతో ఇప్పట్లో బ్రిడ్జి పూర్తయ్యే దాఖలాలు కనిపించడం లేదని పులువురు అభిప్రాయపడుతున్నారు. వచ్చే వర్షాకాలంలో కూడా ప్రయాణీకులకు తిప్పలు తప్పేలా లేవని అంటున్నారు.ఈ బ్రిడ్జి నిర్మాణం కోసం ఈ ప్రాంత ప్రజలు కొన్ని సంవత్సరాలుగా ఎదురుచూశారు.ప్రతీ వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడుతున్నారు.కొద్ది పాటి వర్షానికే రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ప్రయాణీకుల సౌకర్యార్థం బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్తాపన చేయడంతో సంతోషం వ్యక్తం చేశారు కాని అక్కడి పరిస్థితులు చూస్తే



ఇప్పట్లో పనులు అయ్యేలా కనిపించడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా పనులు ప్రారంభించి త్వరగా పూర్తయ్యేలా అధికారులు, నాయకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి

**– జయసాగర్,కంటాత్మకూర్ గ్రామం**

కంటాత్మకూర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్తాపన చేసి రెండు నెలలు కావస్తున్నా ఇంకా పనులు ప్రారంభం కాలేదు,పట్టించుకున్న వారే లేరు.ప్రతీ సంవత్సరం వర్షాకాలంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.పనులకు శంకుస్తాపన చేయడంతో ఎన్నాళ్ళనుంచో ఎదురుచూసిన మా కల నెరవేరుతుందనుకున్నాం కాని ఇంకా పనులు జరగడం లేదు.పనుల్లో జాప్యం కాకుండా వెంటనే పనులు ప్రారంభించేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

# క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందుతాయి

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య



**పాలకుర్తి, మే15 ప్రభాతవార్త :**

క్రీడలతో స్నేహ సంబంధాలు పెంపొందడంతోపాటు మానసికోల్లాసానికి దోహదపడుతాయని జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి ట్రోఫీ క్రీడలను మండలకేంద్రంలోని వెలుగు గురుకుల బాలికల పాఠశాల కళాశాలలో క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలతో నైపుణ్యం సాధించాలని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతోపాటు నైపుణ్యం పెరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముఖ్యమంత్రి క్రీడల పోటీలు యువతీ యువకులకు మానసిక ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని నింపుతుందన్నారు. యువత ఈ ఆటల పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, సర్పంచ్ వి.యాకాంతరావు, తహసీల్దార్ పాల్‌సింగ్, ఎంపీడీవో అశోక్‌కుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యల పరిష్కారానికి వేదిక ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

ప్రజల సమస్యలు పరిష్కారానికి వేదిక ప్రజావాణి కార్యక్రమం అని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అన్నారు. జిల్లాలోని వివిధ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకునేందుకు వచ్చిన ప్రజల నుంచి వినతుల స్వీకరించి ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేడు ప్రజలు భూసమస్యల పరిష్కారానికి రెండు పడకగదులకు భూసమస్యల పరిష్కారానికి వితంతువు, ఆసరా, దివ్యాంగుల పెన్షన్ల గురించి తదితర అంశాలపై జిల్లా వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని అందులో రెవెన్యూశాఖకు సంబంధించిన 30దరఖాస్తులు కాగా, పోలీస్‌శాఖకు నాలుగు, మున్సిపాలిటికి నాలుగు, వ్యవసాశాఖ 2, తదితర డిపార్ట్‌మెంట్లను కలిపి మొత్తం 52దరఖాస్తులు సోమవారం వచ్చాయని, ఈ దరఖాస్తులను పరిష్కారం నిమిత్తం వారి వారి శాఖలకు పంపించడం జరుగుతుందని సాధ్యమైనంత త్వరగా ఈ దరఖాస్తులను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి స్టేషన్‌ఘన్‌పూర్ కృష్ణవేణి డీఆర్‌డీవో పీజీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, వ్యవసాయ శాఖ అధికారి వినోద్‌కుమార్, ముఖ్యప్రణాళిక అధికారి ఇస్మాయిల్, డీసీవో కిరణ్‌కుమార్, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, పరిపాలన అధికారి మన్సూరి, ఎతేషాన్ అలీ పాల్గొన్నారు.

